దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

వార్తాప్రభ
RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 117 | ది.12-7-2024 | విజయవాడ | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

## ఈ నెల 24 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు



**హైదరాబాద్, జూలై 11 (వార్తాప్రభ) :** తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈనెల 24 నుంచి జరగనున్నాయి. ఈమేరకు ప్రభుత్వం నిర్ణయించింది. సమావేశాల నిర్వహణకు సంబంధించి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఈరోజు అసెంబ్లీలో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, రామచంద్ర నాయక్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ జితేందర్ తో పాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# భగవంతుడు ఇచ్చిన శక్తితో మీ రుణం తీర్చుకుంటా

- గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాలా దివాలా తీయించింది
- అసమర్థతతో మూడు షుగర్ ఫ్యాక్టరీలు మూత...రైతులకు న్యాయం చేస్తాం
- అధికారులు కార్పెట్ కల్చర్ మానుకోవాలి
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- అనకాపల్లి జిల్లా దార్లపూడి వద్ద పోలవరం ఎడమ కాల్వను పరిశీలించిన సీఎం





**పాయకరావుపేట/దార్లపూడి,జూలై 11 (వార్తాప్రభ) :** ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తైతే ఉత్తరాంధ్రలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించవచ్చని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సుజల స్రవంతిని పూర్తి చేస్తే ఉత్తరాంధ్ర ప్రాంతమంతా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనకాపల్లి జిల్లాలో 2.80 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు తాగునీటి సమస్య పరిష్కారం అవుతుంది. సుజల స్రవంతి పనుల్లో టీడీపీ హయాంలో చేసిన పనులు తప్ప గత ప్రభుత్వంలో ఒక్క ముందడుగు పడలేదన్నారు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని, ఒక్క ఇంచు కూడా పని ముందుకు కదల్లేదన్నారు. ఐదేళ్లలో ఎక్కడైనా తట్ట మట్టి వేశారా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక తొలిసారి ఉత్తరాంధ్రలో చంద్రబాబు నాయుడు పర్యటించారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గం దార్లపూడి వద్ద గురువారం పోలవరం ఎడమ కాల్వను పరిశీలించారు. అంతకుముందు కాల్వ పనులపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పర్యటనకు వచ్చిన సీఎంకు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు, జిల్లా ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.

**ప్రజల రుణం తీర్చుకునే బాధ్యత నాపై ఉంది..** 'ఓట్లు వేసి గెలిపించిన వారి రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత మాపై ఉంది. రాష్ట్రంలో ఉభయ గోదావరి జిల్లాల తర్వాత ఎక్కువ ఆదరించిన ప్రాంతం ఉత్తరాంధ్ర. కూటమి అభ్యర్థులను మంచి మెజారిటీతో గెలిపించారు. మీ రుణం తీర్చుకోవడానికే ఇక్కడికి వచ్చా. భగవంతుడు నాకు ఇచ్చిన శక్తినంతా ఉపయోగించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి మీ రుణం తీర్చుకుంటా. టీడీపీ-జనసేన-బీజేపీ కలిసి కూటమిగా వచ్చాయి. అరాచకాలు చేసిన వ్యక్తిని, తప్పులు చేసిన వ్యక్తిని ప్రజాకోర్టులో శిక్షించారు. రాజకీయాల్లో విర్రవీగితే సరిచేసే శక్తి ప్రజలకే ఉంది. ప్రజలు గెలవాలి..రాష్ట్రం నిలబడాలని ఎన్నికల ముందు ప్రచారం చేశాం. ఇప్పుడు ప్రజలు గెలిచారు..రాష్ట్రాన్ని నిలబెట్టడానికి మేము కష్టపడతాం. ఇప్పటికే పోలవరం, అమరావతి, విద్యుత్ రంగంపై శ్వేతపత్రం విడుదల చేశాం. పోలవరంను 72 శాతం నేను పూర్తి చేశాను. ఒక దుర్మార్గుడు వచ్చి డయాఫ్రం వాల్ ను గోదావరిలో కలిపేశారు. కాఫర్ డ్యామ్ లు డ్యామేజ్ అయ్యాయి. 2021 జూన్ కు నీళ్లు రావాల్సి ఉండగా నిర్వీర్యం చేశారు. పోలవరం రాష్ట్రానికి వరం. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తి చేసి పోలవరం ద్వారా గోదావరి నీళు తీసుకొస్తే ప్రతి ఎకరాకు నీరు అందించొచ్చు.. కరువు అనే సమస్య ఉండదు. గత ప్రభుత్వ నిర్వాకంతో పోలవరం పూర్తవ్వడానికి ఆలస్యం అవుతోంది. అందువల్ల పురుషోత్తపట్నం, పుష్కర్ లిఫ్ట్ ద్వారా 2,500 క్యూసెక్కుల నీటిని ఈ ప్రాంతానికి తీసుకురావొచ్చు. అండర్ పాస్ లకు కూడా టెండర్లు పిలిచి త్వరితగతిన పూర్తి చేస్తాం.' అని సీఎం తెలిపారు.

**నదుల అనుసంధానంతో కరవు నివారణ..** 'ఉత్తరాంధ్ర సుజల స్రవంతిలో కుడి కాలువ 214 కి.మీ పూర్తి కావాల్సి ఉంది. మొదటి విడతగా కాలువను 93 కి.మీ పూర్తి చేయడానికి రూ.800 కోట్లు ఖర్చు అవుతుంది. దీంతో లక్ష ఎకరాలకు అనకాపల్లి పరిధిలో నీరందించవచ్చు. ఇప్పుడే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తాం. యాక్షన్ ప్లాన్ తయారు చేశాక మరింత వేగవంతంగా పనులు పూర్తి చేస్తాం. ఉమ్మడి తూర్పు గోదావరి, విశాఖ జిల్లాల్లో 4 లక్షల ఎకరాలకు పోలవరం కుడి కాల్వ ద్వారా సాగునీరు అందించవచ్చు. 23 టీఎంసీల నీళ్లతో అనకాపల్లి జిల్లాలో ఇంటింటికీ కుళాయిల ద్వారా నీరందించవచ్చు.

8లో

# రైతుల అభిప్రాయాలకు అనుగుణంగానే రైతు భరోసా ఖరారు - డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క



**ఆదిలాబాద్,జూలై 11 (వార్తాప్రభ) :** క్షేత్రస్థాయిలో రైతుల నుండి అభిప్రాయాలు సేకరించి పూర్తిస్థాయి మార్గదర్శకాలతో 'రైతుభరోసా' పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ఏజెన్సీ కేంద్రంలోని కేబీ కాంప్లెక్స్ సమావేశ మందిరంలో రైతు భరోసా విధివిధానాల ఖరారుపై ఉమ్మడి అదిలాబాద్ జిల్లా రైతుల నుండి అభిప్రాయాలు, సలహాలను క్యాబినెట్ సబ్ కమిటీ సేకరించింది. క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మన్, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తో పాటు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి దినసరి సీతక్క, శాసనసభ్యులు ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాల్లో కీలకమైన రైతు భరోసా పథకాన్ని ప్రజాక్షేత్రంలో రైతుల అభిప్రాయాలకు అనుగుణంగా పకడ్బందీగా అమలు చేసి తీరుతుంది అన్నారు. అన్ని జిల్లాల్లో క్యాబినెట్ సబ్ కమిటీ పర్యటించి ప్రజా క్షేత్రం లో అభిప్రాయాలు సేకరించి ఈ అసెంబ్లీలో నివేదిక పొందుపరుస్తామని అన్నారు. పంట పెట్టుబడి సాయం కోసం అందించే రైతు భరోసా పేద బడుగు వర్గాలకు న్యాయం చేసేదిగా ఉండాలని విజ్ఞప్తులు వస్తున్నాయని అన్నారు. రైతు భరోసా సాయం పై ఇప్పటివరకు ఎలాంటి పరిమితులు ఖరారు కాలేదని, గ్రామం యూనిట్గా తీసుకోవాలని రైతులు ఎక్కువమంది సూచిస్తున్నారని పేర్కొన్నారు. పోడు రైతులకు సర్కారు సాయంపై చర్చించి నిర్ణ నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వం అందించే పంట పెట్టుబడి సాయం రాష్ట్ర ఆర్థిక భారం దృష్ట్యా పెద్ద రైతులకు పక్కనపెట్టి పేద, దళిత గిరిజన రైతులకు అందించాలని పలువురు రైతులు కోరారు. మెస్రం జంగు అనే గిరిజన రైతు మాట్లాడుతూ వర్షాధారంపైనే తాము పంట సాగు చేస్తున్నామని, ఖర్చులు పోను ఏమీ మిగడం లేదన్నారు. కౌలు రైతులకు కూడా సగం వంతు, మిగిలిన సగం ఆర్థిక సాయం పట్టా రైతులకు అందించాలని అన్నారు. వెనుకబడిన అదిలాబాద్ ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో పది ఎకరాల సాగు చేసే రైతులందరికీ తప్పకుండా రైతు భరోసా వర్తింపజేయాలని కోరారు. ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు సర్కారు పంటల సాయం నిలుపుదల చేయాలని, రియల్ ఎస్టేట్ భూములు, సాగుకు పనికిరాని బీడు భూములకు కూడా పంటల పెట్టుబడి సాయాన్ని ఆపివేయాలని ప్రకాష్, గుణవంతు, అనే రైతులు కోరారు .

**ఫసల్ బీమా యోజన ప్రీమియం చెల్లించండి..- ఎమ్మెల్యే పాయల్ శంకర్**

రైతులకు విపత్తు సమయం లో పరిహారం అందించే ఫసల్ బీమా యోజన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని, రైతుల ప్రీమియం డబ్బులు ప్రభుత్వమే చెల్లించాలని కోరారు. బడా పారిశ్రామికవేత్తలకు, మూడు పంటలు సాగు చేసే పెద్ద రైతులకు పంట పెట్టుబడి సాయం అందించకుండా, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని పది ఎకరాలు సాగు చేసే రైతులందరికీ రైతు భరోసా అమలు చేయాలని కోరారు.

**బడ్జెట్లో 20% నిధులు ఆదిలాబాద్ కు కేటాయించాలి - మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు**

వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లాలో 80 శాతం రైతులు వర్షాధారంపైనే పంటలు సాగు చేసి నష్టపోతున్నారని, ఈ జిల్లాకు ప్రభుత్వం స్పెషల్ ప్యాకేజీ అమలు చేయాలని అన్నారు. బడ్జెట్లో ఎక్కువ మొత్తం నిధులు ఖమ్మం జిల్లాకు వెళ్తున్నాయని చలోక్తిగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి ముందు వరసలో ఉన్న ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేకంగా బడ్జెట్లో 20% నిధులు కేటాయించి ఆదుకోవాలని కోరారు. అనంతరం ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మాట్లాడుతూ ఈ పథకం అమలులో రైతులు, ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించేందుకే ఉమ్మడి జిల్లాల సూచనలు స్వీకరిస్తున్నట్లు చెప్పారు చెప్పారు. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి మాట్లాడుతూ.. అన్ని వర్గాల రైతులను ఆదుకున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు బంధు పథకంతో చేరువయ్యారని, ఈ పథకంలో ఆంక్షలు విధించవద్దని కోరారు.

**రైతులు, ప్రజల అభిప్రాయాల మేరకు విధివిధానాలు..** ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార మాట్లాడుతూ.. రైతులకు పంటల పెట్టుబడి సాయం కింద రైతుభరోసా ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చామన్నారు. ఆ హామీ అమలుకు తమ ప్రభుత్వం దృఢసంకల్పంతో ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చే నిధులను దృష్టిలో పెట్టుకొని త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెడుతుందని తెలిపారు. అలాగే రాష్ట్ర పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టే సమయంలోనే రైతు భరోసా అమలుపై విధివిధానాల రూపకల్పన

2లో

# గ్రామీణ రహదారులకు మహర్దశ

- రూ.4,976 కోట్లు నిధులతో 7,213 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి ప్రణాళిక
- 250 మించి జనాభా కలిగిన ప్రతి గ్రామానికీ రహదారి అనుసంధానం
- మ్యాచింగ్ గ్రాంటు 10 శాతానికి తగ్గించేలా కేంద్రంతో మాట్లాడుతాం
- ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంకు అధికారులు, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగంతో సమీక్షలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**విజయవాడ, జూలై 11 (వార్తాప్రభ) :** గ్రామాలకు రహదారుల అనుసంధానంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తేనే ప్రగతి సాధ్యమని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. రూ.4,976 కోట్లు నిధులతో 7,213 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి సిద్ధం చేసిన ప్రతిపాదనలకు చురుగ్గా కార్యరూపం ఇవ్వాలని పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం అధికారులకు దిశానిర్దేశం చేశారు. గ్రామాల్లో రహదారుల నిర్మాణం వల్ల పేదరిక నిర్మూలనతోపాటు సామాజిక, ఆర్థిక ప్రయోజనాలు మెరుగవుతాయనే విషయాన్ని అందరం గుర్తుంచుకోవాలన్నారు. గ్రామీణ రహదారుల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలు మరింత కోరదామని చెప్పారు. విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో పంచా యతీరాజ్ శాఖ ఇంజినీరింగ్ విభాగం అధికారులు, ఏషియన్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంకు (ఎ.ఐ.ఐ.బి.) అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్షలో ఎ.ఐ.ఐ.బి అధికారులు ఆంధ్రప్రదేశ్ రూరల్ రోడ్డు ప్రాజెక్టు గురించి పవన్ కళ్యాణ్కి వివరించారు. 250కి మించి జనాభా కలిగిన ప్రతి గ్రామానికి రహదారుల అనుసంధానం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. 2018-19 ఆర్థిక సంవత్సరంలో మొదలైన ఈ ప్రాజెక్టు ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యతతో కూడిన రహదారుల నిర్మాణం సాధ్యపడుతుందని చెప్పారు. నెలకు రూ.200 కోట్లతో రహదారుల నిర్మాణం చేపడితే ఈ ప్రాజెక్టులో అద్భుతమైన పురోగతి ఉంటుందని తెలిపారు. అందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ. 75 కోట్ల మ్యాచింగ్ గ్రాంటు సమకూరిస్తే బ్యాంకు రూ.125 కోట్ల రుణం మంజూరు చేస్తుందన్నారు.

**గత ప్రభుత్వ హయాంలో బిల్లుల చెల్లింపులో జాప్యం..** ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "గత ప్రభుత్వం హయాంలో బిల్లుల చెల్లింపుల్లో తీవ్ర జాప్యం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణ ప్రక్రియ కుంటుబడింది. ఆ సమస్యను పరిష్కరిస్తే గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యతతో కూడిన రహదారులు అందుబాటులోకి వచ్చేవి. తద్వారా గ్రామీణ అభివృద్ధి సాధ్యపడేది. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ రహదారి ప్రాజెక్టు ద్వారా రహదారుల నిర్మాణం, నిర్వహణ సక్రమంగా సాగేలా చూడాల్సిన బాధ్యత మేం తీసుకుంటాం. పంచాయతీరాజ్ శాఖ ఇంజినీరింగ్ విభాగం పనుల్లో పారదర్శకతను ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో సమీక్షించేందుకు ప్రత్యేక పోర్టల్ అభివృద్ధి చేయాలి. ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించేందుకు వీలుగా ఆ పోర్టల్ లో ప్రత్యేక కాలమ్ పొందుపర్చాలి. ఈ ప్రాజెక్టులో రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చాల్సిన 30 శాతం మ్యాచింగ్ గ్రాంటును 10 శాతానికి తగ్గించే విధంగా అవసరమైన మార్పులు చేయాలని కేంద్రం ప్రభుత్వాన్ని కోరతామ"న్నారు. ఈ సమావేశంలో ఎ.ఐ.ఐ.బి. అధికారులు ఫర్హాద్ అహ్మద్, డా.అశోక్ కుమార్, శ్రీ శివరామకృష్ణ శాస్త్రి, పంచాయతీరాజ్ శాఖ చీఫ్ ఇంజినీర్ బాలూ నాయక్, ఏపీఆర్ఆర్పీ అధికారులు సి.వి.సుబ్బారెడ్డి, పి.వి.రమణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా అంకుర 120 పడకల శిశు సంరక్షణ ఆసుపత్రి ప్రారంభం

- అందరికీ ప్రపంచ స్థాయి గైనకాలజీ మరియు పీడియాట్రిక్ కేర్ అందించడానికి కట్టుబడి ఉంది
- ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ.

**కూకట్ పల్లి, జూలై 11 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో మహిళ మరియు శిశు సంరక్షణ ఆసుప త్రుల ప్రముఖ మరియు విశ్వసనీయ చైన్ అంకుర హాస్పిటల్ హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో తమ నూతన 120 పడకల హాస్పిటల్ ను ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ నేతలు మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గ సభ్యులు ఈటల రాజేందర్, నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు లావు శ్రీ కృష్ణ దేవరాయులు, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, దుబ్బాక నియోజకవర్గ, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు,ఎమ్మెల్యే మాచర్ల నియోజకవర్గం, జూలకంటి బ్రహ్మానందరెడ్డి, మాధవరం రోజా దేవి, కార్పొరేటర్, 122 వివేకానంద నగర్ కాలనీ డివిజన్, డాక్టర్ టి. రఘునాథ్ స్వామి, డిఎం హెడ్ ఆఫీస్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వారి సమక్షంలో ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు నియోజకవర్గంలో భారతదేశ వ్యాప్తంగా కార్యకలాపాల నిర్వహణతో అంకుర మరియు 9ఎం బై అంకురతో ఇప్పుడు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర మరియు ఒడిశాలో 14 ప్రపంచ స్థాయి కేంద్రాలను కలిగి ఉందన్నారు.

## జర్నలిస్టుల సమస్యలపై ప్రత్యేక దృష్టి

- రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి



**విజయవాడ,జూలై 11 (వార్తాప్రభ) :** జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, జర్నలిస్టుల సమస్యలపై తనకు అవగాహన ఉందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి అన్నారు. జర్నలిస్టుల పలు సమస్యలపై గురువారం ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఏపీ ఎం పి ఏ) రాష్ట్ర నాయకులు మంత్రి పార్థ సారధిని కలిశారు. జర్నలిస్టుల బీమా పాలసీ, జర్నలిస్టుల పిల్లల కు ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజు రాయితీ, పెన్షన్ పథకం అమలు, ఇళ్ల స్థలాల జీవో మార్పు, హెల్త్ ఇన్సూరెన్స్ తదితర సమస్యలపై ఏపీ ఎంపీఏ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ నేతృత్వంలో రాష్ట్ర నాయకులు మంత్రిని కలిసి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో జర్నలిస్టులకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన మంత్రి పార్థసారథి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, రాష్ట్ర ప్రభుత్వం కూడా జర్నలిస్టుల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టిందని, జర్నలిస్టుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందనీ చెప్పారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాఖమూరి మల్లికార్జునరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మన్నే సోమేశ్వరావు, రాష్ట్ర కోశాధికారి మత్తి శ్రీకాంత్, నాయకులు కోట రాజా, పుట్టి కృష్ణ ప్రసాద్ తదితరులు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

## పరిశ్రమల అభివృద్ధి, విస్తరణకు తొలి ప్రాధాన్యత

- పారిశ్రామికాభివృద్ధి ఆకాంక్షించే ఫ్రెండ్లీ ప్రభుత్వం మాది - రాష్ట్ర సమాచార,గృహ నిర్మాణశాఖల మంత్రి కొలుసు పార్థసారథి
- పరిశ్రమలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా సమావేశం ఏర్పాటుచేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ను అభినందించిన మంత్రి
- తమ సమస్యల పరిష్కారానికి సమావేశం నిర్వహణపై హర్షం వ్యక్తం చేసిన పలువురు పారిశ్రామికవేత్తలు



**ఏలూరు,జూలై 11 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు తమ ప్రభుత్వం స్నేహపూరిత వాతావరణంలో చేయూత అందిస్తుందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో గురువారం జిల్లా స్థాయి పారిశ్రామిక, పర్యావరణ, కార్మిక భద్రతలపై ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశం ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో మంత్రి పార్థసారథి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయరంగంతో పాటు పారిశ్రామికంగా అభివృద్ధి సాధించినప్పుడే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం, పరిశ్రమల అభివృద్ధి, విస్తరణకు తమ ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గత ప్రభుత్వం తీసుకున్న అస్తవ్యస్త నిర్ణయాల కారణంగా రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి కుంటుపడిందని, అటువంటి వాతావరణాన్ని సరిదిద్ది, పారిశ్రామికవేత్తల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశగా సమావేశంను నిర్వహించడం జరిగిందన్నారు. ఇందుకు కృషిచేసిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ ను మంత్రి అభినందించారు. సమావేశంలో పారిశ్రామికవేత్తలు తెలియజేసిన సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పరిశ్రమల శాఖ మంత్రి పరిష్కరించే దిశగా కృషిచేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

## ఎమ్మెల్సీ హరిప్రసాద్ కు ఏపీఎంపీఏ నేతల అభినందన





**మంగళగిరి,జూలై 11 (వార్తాప్రభ) :** ఇటీవల ఎమ్మెల్సీగా బాధ్యతలు చేపట్టిన జనసేన నేత, సీనియర్ జర్నలిస్ట్, పిడుగు హరిప్రసాద్ ను ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఏ పీ ఎం పి ఏ) రాష్ట్ర నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. మంగళగిరి జనసేన కార్యాలయంలో ఎమ్మెల్సీ హరిప్రసాద్ ను ఏపీ ఎంపీ ఏ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ నేతృత్వంలో గురువారం కలిసి ఎమ్మెల్సీగా ఎన్నికైన సందర్భంగా ఆయనకు చిరు సత్కారం చేసి అభినందించారు. అనంతరం ఏపీ ఎంపీఏ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు సంబంధించిన పలు సమస్యలపై శాసనమండలిలో చర్చించాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎంపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మన్నే సోమేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాఖమూరి మల్లికార్జునరావు, రాష్ట్ర కోశాధికారి మత్తి శ్రీకాంత్, రాష్ట్ర నాయకులు పసుపులేటి చైతన్య, తాళ్లూరు అనిల్ కుమార్, మానేపల్లి మల్లికార్జునరావు, పుట్టి కృష్ణ ప్రసాద్, కోట రాజా, హరి ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

## వార్తాప్రభ - పంచాంగం

**12-7-2024 శుక్రవారం**

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షఋతువు, జ్యేష్ఠమాసం, కృష్ణపక్షం. ఆషాఢమాసం, శుక్లపక్షం

తిథి : షష్ఠి 11.33 వరకు

నక్షత్రం : ఉత్తర 16.08 వరకు

వర్జ్యం : సా.7.19-19.06 వరకు

దుర్ముహూర్తం : 08.16-09.08 వరకు

రాహుకాలం : 10.44-12.22 వరకు

మంచి సమయం : ఉ.6.40 నుండి 7.40 వరకు

సూర్యోదయం : లేదు

సూర్యాస్తమయం : లేదు

వార్తాప్రభ తెలుగు దినపత్రిక
రోజుకు రూ.300/- మాత్రమే
మినిమం 1X6 నెలకు : రూ.1999/-
జూలై 1 నుంచి శుభారంభం
క్లాసిఫైడ్స్
మరిన్ని వివరాలకు :
9347993188, 9666568661
అమ్మకం
అద్దెకు
కంప్యూటర్
ఫర్నీచర్స్
స్థలం
ఆటోమొబైల్స్
కావలెను
సర్వీసు

## వార్తాప్రభ - రాశిఫలాలు




12 రాశుల వారు ఎలాంటి పరిహారాలు పాటించాలనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**మేష రాశి ఫలితాలు..** ఈ రాశి వారిలో వ్యాపారులు ఈరోజు కొన్ని కొత్త నైపుణ్యాలను నేర్చుకోవాల్సి ఉంటుంది. ఇది మీకు వ్యాపారానికి కొత్త బలాన్ని ఇస్తుంది. ఇది మీ ఆర్థిక స్థితిని బలోపేతం చేస్తుంది.

**వృషభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు మిశ్రమ ఫలితాలను పొందుతారు. ఈరోజు మీరు చేసే ప్రయత్నాలన్నింటిలో మంచి విజయం సాధిస్తారు. ఈరోజు రాజకీయాల్లో ఉండే వారు మంచి విజయం సాధిస్తారు.

**మిధున రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు సాయంత్రం మీ కుటుంబ సభ్యులతో కలిసి ఏదైనా శుభకార్యక్రమంలో పాల్గొనే అవకాశం లభిస్తుంది. ఇది మీ మనస్సుకు ప్రశాంతతను ఇస్తుంది. ఈరోజు ఏదైనా విలువైన వస్తువు పోగొట్టుకుందా లేదా దొంగిలించబడుతుందనే భయం ఉంటుంది.

**కర్కాటక రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు ఉపాధి రంగంలో పని చేసే వారికి మంచి ఫలితాలొస్తాయి. ఎందుకంటే ఈరోజు వారు ఉపాధికి సంబంధించిన కొన్ని కొత్త వార్తలను వింటారు. వ్యాపారాల కోసం చేసే ప్రయాణాలు ఆహ్లాదకరంగా, లాభదాయకంగా ఉంటాయి.

**సింహ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో వ్యాపారులు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఉద్యోగులకు శత్రువుల నుంచి కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. కాబట్టి మీరు అప్రమత్తంగా ఉండాలి. మీ ప్రసంగాన్ని నియంత్రించాల్సి ఉంటుం.

**కన్య రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో ఉద్యోగులు చేసే ప్రయత్నాల్లో మంచి ఫలితాలను పొందుతారు. మీ పిల్లల నుండి కొన్ని శుభవార్తలు అందుకుంటారు. ఏదైనా చట్టపరమైన వివాదం ఉంటే, ఈరోజు మీరు విజయం సాధిస్తారు.

**తులా రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు అనేక రంగాల్లో సానుకూల ఫలితాలొస్తాయి. మీ చుట్టూ ఉండే వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుంది. కుటుంబ సభ్యులందరిలో సంతోషం పెరుగుతూ ఉంటుంది.

**వృశ్చిక రాశి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా ఉండాలి. మలం, మూత్రం, రక్తం తదితర సమస్యలు ఏమైనా ఉంటే, మంచి వైద్యుడిని సంప్రదించాలి. ఈరోజు మీ కుటుంబంలో కొన్ని శుభకార్యాలు జరగొచ్చు.

**ధనస్సు రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు సామాజిక రంగంలో శుభ ఫలితాలను పొందుతారు. రాజకీయంలో ఉండే వారికి సానుకూల వాతావరణం ఉంటుంది. ఈరోజు మీరు ఆర్థిక కార్యకలాపాలకు కూడా డబ్బు ఖర్చు చేస్తారు.

**మకర రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు తల్లిదండ్రుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. కుటుంబ కలహాలు ఈరోజు మళ్లీ తిరిగి ప్రారంభం కావొచ్చు. ఇది సంబంధాలలో చీలికను పెంచుతుంది. మీరు ఈరోజు మీ పిల్లల నుండి కొన్ని శుభవార్తలు వినొచ్చు.

**కుంభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో ఉద్యోగులు ఎలాంటి వివాదాల్లో చిక్కుకోకుండా ఉండాలి. వ్యాపారులకు ఈరోజు ప్రతికూల ఫలితాలు ఎదురయ్యే అవకాశం ఉంది. మీ శత్రువులు మీపై ఆధిపత్యం చెలాయించొచ్చు.

**మీన రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చాలా విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. మరోవైపు మీ పిల్లల వివాహం గురించి కొంత ఆందోళన ఉండొచ్చు. బంధువులతో ఆర్థిక లావాదేవీలు చేయడానికి ఈ సమయం సరైనది కాదు.

# ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన మాజీ ఎమ్మెల్యే "పిల్లి" దంపతులు



**కాకినాడ రూరల్,జూలై 11 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ సచివాలయం లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కాకినాడ రూరల్ నియోజక వర్గ కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా "పిల్లి" దంపతులు కాకినాడ రూరల్ కు సంబంధించి పలు అంశాలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.గతంలో 2014-2019 తెలుగుదేశం ప్రభుత్వ హయంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ప్రారంభించి ప్రభుత్వం మారడంతో నిలిచిపోయిన కొన్ని ముఖ్యమైన పనులకు సంబంధించి ఒక నివేదికను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని అలాగే నియోజక వర్గంలో విజయరాయుడుపాలెం గ్రామానికి చెందిన కె.సూర్యప్రకాశ్ బ్రెయిన్ డెడ్ అవ్వడంతో వారి కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సాయం కోరామని అలాగే మరికొంతమందికి వైద్యానికి సంబంధించి ముఖ్యమంత్రి సహాయ నిధి కోరామన్నారు.రూరల్ నియోజక వర్గ పలు సమస్యలు,ఇతర సంక్షేమ కార్యక్రమాలపై చంద్రబాబు సానుకూలంగా స్పందించారని త్వరలోనే వీటిపై కార్యచరణ తెలుపుతామని అన్నారని పిల్లి దంపతులు అన్నారు.

# చిరంజీవి కాసాని చార్విక్ ముదిరాజ్ పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న బీసీ నేత బేరి



**హైదరాబాద్, జూలై 11 (వార్తాప్రభ) :** గండి మైసమ్మ బదురుపల్లి చౌరస్తా దగ్గర మేకల వెంకటేశం ఏసీ ఫంక్షన్ హాల్ లో శ్రీమతి శ్రీ కాసాని కీర్తన కాసాని మహేష్ ల కుమారుడు చిరంజీవి కాసాని చార్విక్ ముదిరాజ్ మొదటి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ పాల్గొని చిరంజీవి కాసాని చార్విక్ ముదిరాజ్ ని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో హాయిగా ఆడుతూ పాడుతూ జీవించాలని క్రమశిక్షణతో ఎదగాలని ఉన్నత శిఖరాలను అందుకోవాలని తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని ఆయుష్మాన్ భవ అంటూ దీవించారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి కాసాని చార్విక్ ముదిరాజ్ తాత అవ్వ కీర్తిశేషులు కాసాని సత్యనారాయణ - కాసాని స్వరూప, అమ్మమ్మ తాతయ్యలు బొర్ర నాగమణి - బొర్ర సత్యనారాయణ ముదిరాజ్, బాబాయ్ - పిన్ని: కాసాని రాజేష్ - కాసాని శ్వేత, మేడ్చల్ జిల్లా మేదరి సంఘం అధ్యక్షులు గొంటు ముకుందం, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు పట్లూరి మోహన్ కృష్ణ వనపర్తి జిల్లా అధ్యక్షులు మధు యాదవ్, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని చిరంజీవి కాసాని చార్విక్ ముదిరాజ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

CHAITANYA COLLEGE
Huda : Maitrivanam, Ground Floor, Ameerpet, Hyderabad-38
Ph : 040-23734825
Direct 10th Class in 6 Months (APOSS) (NIOS) INTER in 6 Months (APOSS) (NIOS)
ONE SITTING (for Discontinued)
B.A./B.Com./B.Sc (All), B.B.A./B.C.A./M.A., M.Com./M.Sc.(All), M.B.A./M.C.A. M.S.W./M.A.(Edu)., Polytechnic Diploma, B.Tech (All), M.Tech (All) M.Phil (All Desiplene)
Director & Correspondent
B.V. TRINADH
MA. M.Ed, M.Phil (Edu.), L.L.B., Cell : 93908 22625

సాయి
కాలేజ్ ఆఫ్ నర్సింగ్ సద్గురు
స్కూల్ ఆఫ్ నర్సింగ్
కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపి
& రీహెబిలిటేషన్
B.P.T., M.P.T. (Neuro, Ortho, Cardio & Respiratory)
B.Sc. (నర్సింగ్), M.Sc. (నర్సింగ్), G.N.M
రాజమండ్రి : 533 103. ఫోన్ : 0883-2490222, 2493
www.saiedugroup.com

ప్రొ॥జి.రాంబాబు సెల్ 9912286666 9010033294
శ్రీ లక్ష్మి వెంకటేశ్వర రియల్ ఎస్టేట్
ఇన్సూరెన్స్ ఏజెంట్
LIC
వసంత పంచమి శుభాకాంక్షలు
ఇల్లు, స్థలాలు,పొలాలు
అమ్మదలచిన,కొనదలచిన వారు సంప్రదించండి
మీ జీవిత భద్రత కోసం లైఫ్/ హెల్త్ ఇన్సూరెన్స్ కొరకు సంప్రదించండి

ఎం.బి. పెయింట్స్
MALLAIAH BROTHERS 60
హెడ్ ఆఫీస్ : 4-8-847, గౌలిగూడ, హైదరాబాద్-500 012.
తెలంగాణ బ్రాంచి ఆఫీస్ : 29-1-25/8, శేషాద్రి వీధి, గవర్నర్‌పేట
విజయవాడ - 520 002. ఆంధ్రప్రదేశ్
మా వద్ద అన్ని రకాల ఆయిల్ బేస్ ఎనామిల్ పెయింట్స్, వాటర్ బేస్ డిస్టంబర్స్, సిమెంట్ ప్రీమియర్, వాల్ పుట్టీ, వార్నిష్, పెయు, అల్యుమినియం పెయింట్స్, కెపిఎస్ గ్రే ఎన్‌సీ థిన్నర్, బీరువా ఫర్నిచర్‌లకు వేయు కలర్స్, ప్యాసర్ టోన్ కలర్, పౌడర్ టెక్స్‌తో సహా అన్ని రకాల షేడ్స్, మార్కెట్‌లో లేని కలర్స్ మా వద్ద సరసమైన ధరలకు లభించును.

పోతిన కుమార్ సెల్ : 6300148993 9014094388
విజయ మిల్క్ పార్లర్
కుమార్ మిల్క్
విన్నకోటవారి చౌక్, విజయవాడ-1
మా వద్ద విజయవారి పాలు, పాల పదార్థములు ఆర్డరుపై సప్లయి చేయబడును.
డోర్ డెలివరీ సౌకర్యము కూడా కలదు

SHREE YADAV & CO.,
EXCLUSIVE SHOWROOM : TILES - SANTARYWARE - FAUCETS - KITCHEN SINKS - MIRRIORS
cere Kajaria, MYK LATICRETE ADHESIVES & GROUTS
Dealers & Stockist in : RAMCO, RASSI, COROMANDAL KINGS Cements
ALL Brands Cements & White cement Visaka & Charminar AC Sheets, G.I., C.I., S.W.G, M.S.Pipes & Fittings, AC Sheets, Doors, Windows, Steel Sink, CP Bathroom Fittings Tiles, Sanitary Ware & Hardware Ets., Marbles, Granite & Elevation Tiles (Stone Polishing & Cutting Works)
MARBLES, GRANITES & ELEVATION TILES (STONE POLISHING & CUTTING WORKS)
#10-127, Prem Vijaya Nagar colony, Near Mirzalguda Bus Stop, Malkajgiri, Hyderabad - 500 047

Satish : 8019483050 - Ranga : 9247284050
దివ్యసాయి ఎలక్ట్రికల్స్
DIVYASAI ELECTRICALS
WHOLESALE & RETAIL ELECTRICAL GOODS
Opp. Steel Palce, Samarangam Chowk, Main Road, Vijayawada - 520 001
VIHAN GM legrand FINECAB

## త్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన చెన్నూరు విద్యార్థిని



**పెడన,జూలై 11 (వార్తాప్రభ) :** చెన్నూరు జిల్లా పరిషత్ హై స్కూలు విద్యార్థిని త్రిబుల్ ఐటీ లో సీటు సాధించింది.పదవ తరగతిలో ఈమె 567 మార్కులు సాధించింది.గ్రామానికి చెందిన పోతన చంద్రికకు శ్రీకాకుళం బ్రాంచ్ లో ఈ సీటు లభించింది.ఈ విషయాన్ని పాఠ శాల ప్రధానోపాధ్యాయిని సౌజన్య తెలిపారు. ఈ సందర్భంగా చంద్రికను పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు.

## గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

-యాడ్స్ మేనేజర్, వార్తాప్రభ

# ఉచిత ఇసుక విధానం హర్షణీయం

● చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన భవన నిర్మాణ కార్మికులు



**కాకినాడ,జూలై 11 (వార్తాప్రభ) :** ఉచిత ఇసుక విధానంపై భవన నిర్మాణ కార్మికులు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి ఎమ్మెల్యే వనమాడి కొండబాబు సమక్షంలో పాలాభిషేకం చేశారు. గురువారం కాకినాడ మెయిన్ రోడ్డు గ్లాసు హౌస్ సెంటరు నందు భవన నిర్మాణ కార్మికులు చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఇసుకపై తీసుకున్న అనాలోచిత నిర్ణయాలపై భవన నిర్మాణ కార్మికులు పూట గడవక ఎన్నో రోజుల పస్తులు ఉండాల్సిన పరిస్థితి దాపురించిందిన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న ఉచిత ఇసుక విధానంపై కార్మికులు హర్షం వ్యక్తంచేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఉచిత ఇసుకపై తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ భవన నిర్మాణం కార్మికుల కళ్ళలో ఆనందం చూస్తే హృదయం ఉప్పొంగిపోయింది అన్నారు.త్వరలో అన్నా క్యాంటీన్ లు ప్రారంభించడం జరుగుందని దీనితో పస్తులు ఉండాల్సిన అవసరం ఉండదని ఎమ్మెల్యే వనమాడి అన్నారు.అనంతరం ఎమ్మెల్యే వనమాడి కార్మికులకు స్వీట్లు పంచిపెట్టి అనందం పంచుకున్నారు.కార్మికులకు గొడుగులు అందజేశారు.ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకుడు,ది కాకినాడ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు గ్రంధి బాబ్జీ,బచ్చు శేఖర్, తెదేపా నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, టిఎన్టియుసీ నాయకుడు గదులు సాయిబాబా,భవన నిర్మాణ కార్మికులు కాశీ, శేఖర్, పల్లేటి సహేబ్,సాయి, పూర్ణ,శ్రీను,దుర్గారావు తదితరులు పాల్గొన్నారు

# భవిష్యత్తులో సోలార్ విద్యుత్ కీలకం



**కాకినాడ, జూలై 11 (వార్తాప్రభ) :** భవిష్యత్తులో సోలార్ విద్యుత్ చాలా కీలకంగా మారుతుందని ఆర్‌కే. సోలార్ సిస్టం ప్రొప్రైటర్ ఎస్ రాజ్ కుమార్ అభిమన్యు అన్నారు. గురువారం కాకినాడ అయోధ్య నగర్ లో ఏర్పాటు చేసిన ఆర్కే సోలార్ సిస్టం బ్రాంచి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అభిమన్యు మాట్లాడుతూ 25 ఏళ్ల పాటు నిర్విరామంగా ఈ సిస్టం పనిచేస్తుందని ఆ కాలంలో ఏమైనా మరమ్మతులు వస్తే తాము నిబంధన లోబడి రిపేరు చేస్తామన్నారు.ఈ పథకంలో సబ్సిడీతో పాటు బ్యాంకు రుణం కూడా అందిస్తున్నట్లు చెప్పారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని ఆయన చెప్పారు. ప్రధాని మోడీ ప్రవేశపెట్టిన సూర్యఘర్ పథకంనకు సంబంధించి ఈ సోలార్ విద్యుత్ వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్ ఎస్వీబీఎస్ భగవాన్, దేవకి కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో ప్రపంచ జనాభా దినోత్సవం



**కాకినాడ,జూలై 11 (వార్తాప్రభ) :** ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ,పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా. బి ఈ వి ఎల్ .నాయుడు తెలిపారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా వక్తృత్వ పోటీలు ఆదిత్య డిగ్రీ కళాశాలలో జరిగాయి. ఈ సందర్భంగా డా.నాయుడు మాట్లాడుతూ మానవ వనరుల అభివృద్ధి ఆరోగ్యకరంగా ఉన్నప్పుడే దేశం మరింత అభివృద్ధి చెందుతుందని,మానవ వనరుల వినియోగం సరైన రీతిలో ఉన్నప్పుడు దేశం ఆర్థికంగా బలపడుతుందని తెలిపారు. పెరిగిన జనాభాను,జనాభాలో అత్యధిక శాతం ఉన్న యువతను దేశ అభివృద్ధి వనరులుగా మలచుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా వక్తృత్వ పోటీలలో బి.సందీప్,వి.హిమబిందు,ఎమ్. శ్రీ కళ్యాణ్ మొదటి మూడు స్థానాల్లో నిలిచారు.విజేతలకు డా.నాయుడు ప్రశంసా పత్రాలు మరియు జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇంచార్జి మూర్తి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు,ఎల్ .దివాకర రావు,వాలంటీర్లు పాల్గొన్నారు.

# రైతుల అభిప్రాయాలకు అనుగుణంగానే రైతు భరోసా ఖరారు - డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క

(మొదటిపేజీ తరువాయి)

చేస్తామన్నారు. ఇందుకోసమే తమ ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీని నియమించినట్లు చెప్పారు. ఉమ్మడి జిల్లాల్లో పర్యటించి.. ప్రజలు, రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించి విధివిధానాలు రూపొందించాలని నిర్ణయించినట్లు తెలిపారు.

**అర్హులకే రైతుభరోసా: తుమ్మల..** క్యాబినెట్ సభ కమిటీ సభ్యుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. నిజమైన రైతులకే రైతుభరోసా అందించేందుకు అన్ని వర్గాల ప్రజల నుంచి అభిప్రాయాలు స్వీకరిస్తున్నట్లు చెప్పారు. అన్ని వర్గాల ఆలోచనల మేరకు అర్హులైన చిన్న, సన్నకారు రైతులకు రైతుభరోసా అందిస్తామన్నారు.

**నిజమైన రైతులను ఆదుకుంటాం:పొంగులేటి..** క్యాబినెట్ సబ్ కమిటీ మరో సభ్యుడు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. నిజమైన రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని తెలిపారు. మరో 8 ఉమ్మడి జిల్లాల్లోనూ ప్రజల అభిప్రాయాలు సేకరిస్తామన్నారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో ఎంపీ గొడెం నగేష్ శాసనసభ్యులు అనిల్ జాదవ్, రామారావ్ పటేల్, హరీష్ రావు, వెడం బొజ్జు , పెద్దపల్లి ఎంపీ వంశీ,జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు.

వార్తా ప్రభ
హైదరాబాద్

# అనుమతులు లేవంటున్న చైర్పర్సన్

❍ అక్రమ సెల్లర్ నిర్మాణాన్ని ఆపలేని అధికారల ఆంతర్యం ఏమిటి? ముడుపులు అందాయా? ❍ అధికారుల అండతో సక్రమంగా జరుగుతున్న పనులా? ❍ రోజు విడిచి రోజు జోరుగా పనులు పట్టించుకోని అధికారులారా

❍ జిల్లా కలెక్టర్ దృష్టికి అసలు అధికారులు తీసుకువెళ్లారా?





**భద్రాద్రి కొత్తగూడెం జులై 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అక్రమ సెల్లర్ నిర్మాణాన్ని ఆపలేని అధికారల ఆంతర్యం ఏమిటి? కొత్తగూడెం పట్టణం అభివృద్ధి చెందుతుంది అభివృద్ధిని సాకుగా చూపుతూ అక్రమ సెల్లర్ నిర్మాణాలు చేపడుతున్న అధికారులు పట్టించుకోకపోవడం వారికి అండగా నిలుసన్తా అన్ని విధాల వెసులుబాటులు కల్పిస్తూ పనులు జోరుగా కొనసాగిస్తున్నారు. బస్టాండ్ సెంటర్లో మెయిన్ రోడ్డు మీదనే అక్రమ పద్ధతిలో అనుమతులు లేకుండానే సెల్లర్ నిర్మాణం జరుగుతుంది. ఈ విషయమై కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి ను కొత్తగూడెం మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి ని కొత్తగూడెం మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి ని వివరణ కోరగా కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో నిర్మిస్తున్న సెల్లార్ నిర్మాణానికి అనుమతులు లేవని అందరూ ముక్తకంఠంతో అంటున్నారే కానీ ఆపే అధికారం లేదా ఎవరి దగ్గర ఉన్నది అర్థం కాని పరిస్థితి. కలెక్టర్ జితేష్ వి పాటిల్ దృష్టికి తీసుకు వెళ్తానని అనుమతి లేని నిర్మాణాలు చేపట్టవద్దని కొత్తగూడెం పురపాలక కార్యాలయంలో అనుమతులు తీసుకొని నిర్మాణాలు చేపట్టాలని సెల్లర్లకు ఎటువంటి అనుమతులు ఉండవని అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించేది లేదని అంటున్నారు బాగానే ఉంది. ప్రతి ఒక్క అధికారి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు తప్ప ఏ అధికారి కూడా సరియైన సమాధానం ఇవ్వలేకపోతున్నారు. బస్టాండు సెంటర్లో నిర్మిస్తున్న అక్రమ సెల్లర్ల నిర్మాణం ఉన్నత అధికారులకు సమాచారం అందించామని ఉన్నతాధికారుల ఆదేశాలు రాగానే వాటిని త్వరలోనే నిలుపుదల చేస్తామని కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ గత వారంలో అన్నారు. మరి ఆదేశాలు ఎప్పుడూ మున్సిపల్ కార్యాలయానికి అందుతాయో తెల్వని పరిస్థితి. కొత్తగూడెం మున్సిపల్ లో టిపిఓ ఎందుకు ఉన్నట్టు అర్థం కాని సమస్య. కట్టడాలు పూర్తయినాక నిలుపుదల చేసే ఆదేశాలువీరికి అందుతాయా అని పలువురు సందేహం వెలిబుచ్చుచున్నారు. నిత్యము బస్టాండు మెయిన్ రోడ్డులు రద్దీతో కిటకిటలాడుతుంటాయి. ఉన్న కొద్ది రోడ్డులోనే ఈ అక్రమ సెల్లర్ నిర్మాణదారులు కంకర ఇసుక రోడ్డు పక్కనే వేయడంతో వాహనదారులకు ఇబ్బందికరంగా మారిపోయింది. ఆర్ అండ్ బి అధికారులైన రోడ్డు విషయంలో కల్పించుకుంటే బావుంటుంది. కొత్తగూడెం ప్రాంతంలో ఆర్థిక బలం అండబలం ఉంటే ఎలాంటి అక్రమ కట్టడాలైన కట్టవచ్చు అని ఇక్కడ జరుగుతున్న పరిణామాలను చూస్తే తెలిసిపోతుంది. వీరికి అడ్డుపడేవారు ఎవరు లేకపోవడం ఎవరైతే మాకేంటి మమ్మల్ని ఆపేది ఎవరు అన్న రీతిలో ప్రవర్తిస్తున్నారు. అధికారులకు తెలియకుండానే వారి అండదండలు లేకుండానే ఇంత తతంగం జరుగుతుందా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ దగ్గరికి వచ్చినప్పుడే ఇలాంటి అక్రమ కట్టడాలను తిరస్కరిస్తే ఈ విధంగా కొత్తగూడెంలో విచ్చలవిడిగా అక్రమంగా బహులంతస్తులు వెలుస్తాయా. నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారే తప్ప ఇది నా పని నేనే చేయాలి అన్న ఆలోచన లేకపోవడం బాధాకరం. నెల నెల ప్రభుత్వం నుండి జీతం తీసుకుంటున్నాను అనే ఒకసారైనా ఆలోచన రాకపోవడం బాధాకరం. అధికారులు వారిపైన ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి కేసు నమోదు చేయవచ్చు కానీ ఎవరిపై కేసు నమోదు చేయరు. స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా అక్రమ కట్టడాలను కడుతున్న ఆపే ప్రయత్నం చేయరు. ఇప్పటికైనా కొత్తగూడెం లో జరుగుతున్న అక్రమ కట్టడాలను అరికట్టి వారిపై కేసులు నమోదు చేయవలసిందిగా నిర్మాణాలు మొత్తం పూర్తి అయ్యే దాకా అధికారులు చూసి చూడనట్టు ఉండడం కాకుండా అక్రమ కట్టడాలు తుది దశలో ఉన్నప్పుడే వారిపై కఠిన చర్యలు తీసుకొని అవసరమైతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లవలసిందిగా స్థానిక ప్రజలు కోరుతున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి రెవెన్యూ ఆర్ అండ్ బి మున్సిపల్ అధికారులు దీనిపైన కఠిన నిర్ణయం తీసుకొని అక్రమ కట్టడాలు కట్టే వారిపై చర్యలు తీసుకొని వాటిని కూల్చివేయాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

## నేటి మనిషి చిత్రం




అక్రమాలు పెరిగిపోయె
న్యాయమే తరిగిపోయె
నైతిక విలువలు కరువై
మనిషితనం శూన్యమాయె
దైవభక్తి దూరమాయె
మనిషి బ్రతుకు ఘోరమాయె
మితిమీరిన స్వేచ్ఛతో
ఆగడాలు ఎక్కువాయె
స్వార్థమే ప్రాణమాయె
అత్యాశ అధికమాయె
పొరుగువారి ఎదుగుదల
అట్టడుగున పడిపోయె
ఎటుచూసినా మోసమే!
అడుగడుగునా వేషమే!
పరిస్థితులు చక్కజేయు
మహనీయులు అవసరమే!

**-గద్వాలసోమన్న**
9966414580

## ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్.ఎల్.బి నగర్ నూతన కార్యవర్గం



**కుత్బుల్లాపూర్ జూలై 11 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 128 – చింతల్ డివిజన్ ఎన్.ఎల్.బి నగర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ సంఘం సభ్యులు సమిష్టిగా పనిచేసి కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని, కాలనీ అభివృద్ధిలో మా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బస్వరాజ్, సాయి రెడ్డి, పవన్, ఎన్.ఎల్.బి నగర్ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులు ఆకుల ప్రభాకర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు భరత్, మహేష్, కోశాధికారి బాలస్వామి గౌడ్, అనిల్ షిండే, ఉమాశంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్వర్ రెడ్డి, సలహాదారులు సురేష్ గౌడ్, ప్రకాష్, సభ్యులు వాసుదేవ్, బ్రహ్మం, కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# కష్టించి దేశనేతగా ఎదిగిన మహనీయులు బండి సంజయ్!!

■ ప్రతి ఒక్కరిని అన్న, అక్క అని పిలిచే అతి సామాన్యులు బండి ■ ఎంత ఎదిగినా అంత ఒదిగి ఉండాలనే గొప్ప సిద్ధాంతి బండి ■ సేవా కార్యక్రమాలతో వైభవంగా కేంద్ర మంత్రి జన్మదిన వేడుకలు ■ 60 మంది అనాధ చిన్నరులకు నూతన వస్త్రాలు బహూకరణ ■ తబిత ఆశ్రమంలో ఐరన్ గేట్, టాయిలెట్స్ నిర్మాణంకు ఆర్థిక సహాయం ■ కందుల సంధ్యారాణి, రామగుండం బిజెపి నేత





**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 11 (వార్తాప్రభ ప్రతినిధి)** కష్టించి దేశనేతగా ఎదిగిన మహనీయులు బండి సంజయ్ అని కొనియాడారు రామగుండం బిజెపి నేత కందుల సంధ్యారాణి. ఈ మేరకు గురువారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన సందర్భంగా నియోజకవర్గ పరిధిలో వివిధ సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు మహిళా నేత. రామగుండంలోని తబిత ఆశ్రమంలో ఐరన్ గేట్, టాయిలెట్స్ నిర్మాణంకు ఆర్థిక సహాయం చేశారు. 60 మంది అనాధ చిన్నరులకు నూతన వస్త్రాలు బహూకరించారు. ప్రతి ఒక్కరిని అన్న, అక్క అని పిలిచే అతి సామాన్యులు బండి సంజయ్ అని ఎంత ఎదిగినా అంత ఒదిగి ఉండాలనే గొప్ప సిద్ధాంతి బండి కీర్తింపబడతారని వర్షం వ్యక్తం చేశారు. ఆ భగవంతుడి ఆశీర్వాదంతో బండి సంజయ్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని అలాగే మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి తెలంగాణ ప్రజలకి, కరీంనగర్ గడ్డకి విశిష్టమైన సేవలు అందించాలి భగవంతుని వేడుకున్నట్లు సంధ్యారాణి స్పష్టం చేశారు. వివిధ ప్రాంతాలలో నిర్వహించిన సేవా కార్యక్రమాలలో కందుల సంధ్యారాణితో పాటుగా మేరుగు హన్మంతు గౌడ్, గంధ్ల ధర్మపురి, మిట్టపల్లి సతీష్, బాణాల స్వామి, గుండబోయిన భూమన్న, కోడూరి రమేష్ పైతరి రాజు, తబితా ఆశ్రమ నిర్వాహకులు భూక్యా వీరేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మెరిట్ ఆధారంగానే పోస్టులు

■ జిల్లా ఉపాధి కల్పనాధికారిని వేల్పుల విజేత
■ పైరవీకారుల ఉచ్చులో నిరుద్యోగులు పడవద్దు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 11 వార్త ప్రభ ( ప్రతినిధి ):** కొత్తగూడెం,ప్రభుత్వ మెడికల్ కళాశాలలో 155 పోస్టుల భర్తీ కొరకై జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి మీ అందరికీ తెలిసిందే . దాని కొరకై 5000 మంది కి పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. మెరిట్ ఆధారంగా పోస్టులు ఫిలప్ చేయడానికి సమాయత్తమవుతున్న సందర్భంలో సంబంధిత ఏజెన్సీ వారు పోస్టుల భర్తీ కి సంబంధించిన నోటిఫికేషన్ ను జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ చేయరాదని, తమ ఏజెన్సీ ద్వారానే పోస్టుల భర్తీ జరగాలని జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ వేసిన నోటిఫికేషన్ ను సవాలు చేస్తూ హైకోర్టు కు వెళ్లడం జరిగినది. అయితే దానికి సంబంధించి ఇక్కడ జరిగిన పరిణామాలను ఎందుకు ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ నోటిఫికేషన్ వేయవలసి వచ్చినదో దానికి కావలసిన పూర్తి సమాచారాన్ని మనం హైకోర్టుకు విన్నవించటం జరిగినది. దానిపై కోర్టు వారి ఆదేశం కోసం ఎదురు చూడటం జరుగుతుంది. ఏది ఏమైనప్పటికీ ఈ పోస్టులన్నీ అభ్యర్థుల అర్హత ప్రతిభ ఆధారంగానే భర్తీ చేయడం జరుగుతుంది. ఇది అందరూ గమనించగలరు. అయితే ఈ పోస్టుల భర్తీ ఆలస్యం అవుతున్న దశ లో కొందరు నిరుద్యోగులను ఏమార్చే ప్రయత్నాలు చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది...కావున నిరుద్యోగులు ఎవ్వరూ దళారుల మాటలు విని మోసపోవద్దని తెలియచేస్తున్నాను. ఈ పోస్టులు అన్నీ మెరిట్ ఆధారం గానే , వారి అర్హత ఆధారం గానే భర్తీ చేయబడతాయి. కావున డబ్బులు ఇస్తే ఉద్యోగం వస్తుందనే అపోహలో నిరుద్యోగులు మోసపోవద్దు. ఒకవేళ మేము కోర్టుకు వెళ్ళాము కాబట్టి పోస్టులు మేమే ఫిలప్ చేస్తాము అని ఏజెన్సీ వారు అభ్యర్థుల నుంచి డబ్బులు అడిగినా లేదా జిల్లా అధికారుల నుంచి పోస్టులు భర్తీ చేయడం జరుగుతుంది కాబట్టి మేము జిల్లా అధికారులతో మాట్లాడి మీకు పోస్ట్ ఇప్పిస్తాము , మాకు డబ్బులు ఇవ్వండి అని ఎవరైనా దళారులు అభ్యర్థులను సంప్రదించినా అస్సలు డబ్బులు ఇవ్వరాదు .అలా దళారులకు కానీ ,ఇతర వ్యక్తులకు గానీ డబ్బులు ఇచ్చి మోసపోవద్దని జిల్లా ఉపాధి కల్పనా అధికారిని వేల్పుల విజేత ఒక ప్రకటనలో కోరారు.. ఒకవేళ ఎవరైనా డబ్బులు అడిగితే వెంటనే సంబంధిత పోలీసు స్టేషన్ లో కంప్లయింట్ చేయాలని తెలియచేసారు ఎవరైనా నిరుద్యోగుల నుంచి ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి డబ్బులు తీసుకుంటే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, డబ్బులు తీసుకున్న వారినే కాకుండా డబ్బులు ఇచ్చిన వారు కూడా శిక్షార్హులే అని జిల్లా ఉపాధి కల్పనా అధికారిణి వేల్పుల విజేత ఒక ప్రకటనలో తీవ్రంగా హెచ్చరించడం జరిగింది.

# కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి సహకరిస్తాను.

◆ శాసనసభ్యులు అరికపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, జూలై 11 (వార్తాప్రభ):** మాదాపూర్ డివిజన్ పరిధిలోని కృష్ణ నగర్ కాలనీ మరియు న్యూ సైబర్ వ్యాలీ కాలనీలలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగినది. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ కృష్ణ నగర్ కాలనీ మరియు న్యూ సైబర్ వ్యాలీ కాలనీలలో సంయుక్తంగా ఇరువురి కాలనీలకు ఉపయోగపడే విధంగా అందరికి ఆమోదయోగ్యమైన కమ్యూనిటీ హాల్ ను నిర్మించుకుంటామని, కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోరకు తమ వంతు సహాయ సహకారాలు అందిచాలని ఎమ్మెల్యే గాంధీ కి వినతి పత్రం ద్వారా కాలనీ వాసులు కోరడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కృష్ణ నగర్ కాలనీ మరియు న్యూ సైబర్ వ్యాలీ కాలనీల వాసుల విజ్ఞప్తి మేరకు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలో ఉంటాయని, కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం తన వంతు కృషి చేస్తానని, కృష్ణ నగర్ కాలనీ మరియు న్యూ సైబర్ వ్యాలీ కాలనీలలో సంయుక్తంగా ఇరువురి కాలనీలకు ఉపయోగపడే విధంగా అందరికి ఆమోదయోగ్యమైన కమ్యూనిటీ హాల్ ను నిర్మించుకోవడానికి ముందుకు రావడం చాలా సంతోషకరమైన విషయం అని, కమ్యూనిటీ హాల్ ను కాలనీల సంక్షేమం, అభివృద్ధి కోసం చక్కగా సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు. అదేవిధంగా కమ్యూనిటీ హాల్ లో సమావేశాలు, సభలు, చిన్న చిన్న ఫంక్షన్ లు, జన్మదిన వేడుకలు నిర్వహించుకునేందుకు వీలుగా భవనం ఉపయోగపడుతుంది అని, కాలనీల అభివృద్ధికి విశేషంగాహొ కృషి చేస్తానని, కమ్యూనిటీ హాల్ కోసం నిధులు కేటాయించడానికి సిద్ధం అని, ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి వచ్చిన పరిష్కరిస్తానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. మాదాపూర్ డివిజన్ మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయ షెక్తుల కృషి చేస్తానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేస్తారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ కాలనీ వాసులు నర్సింగరావు, వెంకటేష్ గౌడ్, వెంకట్ రెడ్డి, వీరభద్ర ,సూర్యనారాయణ, అశోక్ పాత్రో, ఫణిరాజు, రాజా చెలమకురి, కృష్ణారావు, మంగేష్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కులాంతర వివాహం చేసుకున్న జంటకు 2.50 లక్షల నగదు ప్రోత్సాహకం చెక్కు అందజేత



**కుత్బుల్లాపూర్ జూలై 11 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కులాంతర వివాహం చేసుకొని జీవనం కొనసాగిస్తున్న జంటకు కులంతార వివాహ ప్రోత్సాహకం కింద మంజూరైన 2.50 లక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ గురువారం ఆ జంటకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.డబ్ల్యూ.ఓ కె.శ్రీకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు అవుతుంది

■ ఇచ్చిన హామీలు నెరవేరేది ఎప్పుడు మహిళలకు?
■ హైదరాబాద్ మహిళా ధర్నాలో
■ మహిళా వైస్ ప్రెసిడెంట్ బానోతు విజయలక్ష్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జులై 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** హైదరాబాద్ ధర్నా చౌక్ ఇంద్ర పార్క్ వద్ద రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కేంద్రం మంత్రి కిషన్ రెడ్డి, బంగారు శృతి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ, మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మహిళా ధర్నా నిర్వహించిన కార్యక్రమంలో మహిళా మోర్చా వైస్ ప్రెసిడెంట్ బానోతు విజయలక్ష్మి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు గడుస్తున్నప్పటికీ ఇచ్చిన హామీలు ఇప్పటివరకు నెరవేర్చడం లేదని, వెంటనే హామీలు నెలవేర్చాలని ఆమె డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ కన్నా కాంగ్రెస్ పాలన దారుణంగా ఉందని మహిళలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని, రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని, ఇందుకు నాగర్ కర్నూల్ ఘటన ఉదాహరణ అని, ఆరు గ్యారంటీలంటూ ఉచిత బస్సు ప్రయాణం ఒకటి పెట్టి అందులో మహిళలు కొట్టుకుంటున్నారని, విద్యార్థినిలకు స్కూటీలు అన్నారు, నాలుగు లక్షలు మహిళలకు ఇస్తామని చెప్పారని, ఇలా అనేక హామీలు ఇచ్చారని ఏవి అమలు చేయడం లేదని తులం బంగారం ఏమైందని ఆమె ప్రశ్నించారు

# వడ్డేపల్లి నర్సింగరావుకు ఘన నివాళులు అర్పించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు



**కూకట్ పల్లి, జులై 10 (వార్తాప్రభ):** స్వర్గీయ డ్డేపల్లి నర్సింగ్ రావు జన్మదినం సందర్భంగా ఘన నివాళులు అర్పించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు. బుధవారం కుకట్ పల్లి, వివేకానంద నగర్ శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్నటువంటి వడ్డేపల్లి నర్సింగరావు విగ్రహం వద్ద వారి యొక్క 72'వ జన్మదిన వేడుకలు వారి అభిమానులు ఘనంగా నిర్వహించారు, ఈ వేడుకల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీ.ఎన్.ఆర్ ముద్దుబిడ్డ వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని వారి విగ్రహానికి పుష్పాంజలి సమర్పించి ఘనంగా నివాళులర్పించారు, జోహార్ వి.ఎన్.ఆర్, అమర్ హై వి.ఎన్.ఆర్ అనే నినాదాలతో ఆ ప్రాంగణమంతా మారు మోగింది. ఈ కార్యక్రమంలో శేర్లింగంపల్లి నియోజకవర్గ వి.ఎన్.ఆర్ అభిమానులు, కాంగ్రెస్ నాయకులు, బిజెపి నాయకులు, శ్రేయోభిలాషులు, పత్రిక విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధి వినాయక ఆలయంలో మహాలక్ష్మి అమ్మవారి మకర తోరణానికి ఎమ్మెల్యే విరాళం



**మల్కాజిగిరి :జులై 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** యాదవ నగర్ సిద్ధి వినాయక ఆలయంలో మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఆయన సతీమణి మర్రి మమత గురువారం కుటుంబ సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో కొలువుదీరిన మహాలక్ష్మి అమ్మవారికి మకర తోరణానికి 75 వేల రూపాయలను విరాళంగా ఆలయ ప్రతినిధులకు అందజేశారు. అదేవిధంగా స్థానిక కార్పొరేటర్ మేకల సునీతా రాము యాదవ్ సైతం అమ్మవారి మకర తోరణానికి 11 వేల 116 రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, మేకల రాము యాదవ్, జెఎసి వెంకన్న, శ్రీరాములు యాదవ్, బైరు అనిల్, కిట్టు, నర్సింగ్ రావు, లక్ష్మణ్ యాదవ్, అనిత, శైలజ, వరలక్ష్మి, లీల తదితరులు పాల్గొన్నారు.

# బ్లాక్ బెల్టులు సాధించిన విద్యార్థులకు ఏసీపీ అభినందన

**కరీంనగర్, జులై 11: :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఒకినావా మార్షల్ అర్ట్స్ అకాడమీ ఇటీవల నిర్వహించిన బ్లాక్బెల్ట్ ఫోటీ పరీక్షలలో కొత్తపల్లి మండలము చింతకుంట గ్రామానికి చెందిన ముగ్గురు విద్యార్థులు పి రోహన్, వి హరితేజ, బి హిమతేజలు బ్లాక్ బెల్టులు సాధించారు. ఈ సందర్భంగా బెల్టులు సాధించిన విద్యార్థులను స్థానిక రూరల్ అసిస్టెంట్ కమీషనర్ అఫ్ పోలీస్ శ వెంకట రమణ వారి కార్యాలయములో అభినందించారు.

# ఎడిటోరియల్

## గుంతలు తీసిన సొంత నేతలు... జగన్ డెసిషన్ ఇదేనా?

ఏపీలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైసీపీ ఘోరంగా ఓడిపోయిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా గతంలో 151 స్థానాలు గెలుచుకున్న ఆ పార్టీ ఈదఫా 11 స్థానాలకే పరిమితమైపోయింది. ఈ సమయంలో... పార్టీ ఓటమికి ప్రభుత్వంలో ఉన్నప్పుడు తీసుకున్న నిర్ణయాలు, చేసిన పనుల రూపంలో ఎన్ని కారణాలు ఉన్నా... ఇంటర్నల్ గా కూడా చాలా కారణాలే ఉన్నాయని గ్రహించారని అంటున్నారు.అవును... ఏపీలో వైసీపీ ఘోర పరాజయానికి ప్రభుత్వ పరంగా తీసుకున్న నిర్ణయాలు ఎంతవరకూ కారణం అనే సంగతిపై ఇప్పటికే జగన్ అండ్ కోకి ఒక క్లారిటీ వచ్చేసి ఉంటుందని అంటున్నారు. అయితే ఆ కారణాలే కాకుండా... ఇంటర్నల్ వెన్నుపోట్లు కూడా ఉన్నాయని, సొంత నేతలే గుంతలు తవ్వారని జగన్ బలంగా నమ్ముతున్నారని, ఈ మేరకు సమాచారం కూడా ఉందని అంటున్నారు. దీంతో జగన్ సీరియస్ గా డెసిషన్ తీసుకోబోతున్నారని అంటున్నారు.వాస్తవానికి ఇటీవల జరిగిన ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికలో జగన్ సంచలన నిర్ణయాలు తీసుకున్న సంగతి తెలిసిందే. గతంలో ఎన్నడూ లేని స్థానిలో అన్నట్లుగా సుమారు 58 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టిక్కెట్టు ఇవ్వలేదు! వీరిలో నలుగురైదుగురు మాత్రం ప్లాన్ కింద నుంచి పక్కకు జరిగి వారి దారి వారు చూసుకున్నారు. ఇంకొంతమంది మాత్రం జగన్ పై రివెంజ్ ప్లాన్ చేసుకున్నారని అంటున్నారు.ఇందులో భాగంగా... సిట్టింగ్ ఎమ్మెల్యే అయిన తమకు కూడా టిక్కెట్ ఇవ్వలేదనే ఆక్రోశంతోనో, ఆగ్రహంతోనో.. లేక, జగన్ కు షాక్ ఇవ్వాలనో తెలియదు కానీ వారిలో సుమారు 10 నుంచి 15 మంది వైసీపీ నేతలు... గత ఎన్నికల్లో ప్రత్యర్థులకు తెర వెనుక మద్దతు పలికారట. ఈ మేరకు జగన్ కు పక్కా సమాచారం అందిందని అంటున్నారు. దీంతో... ప్రస్తుతం ఈ విషయం వైసీపీలో హాట్ టాపిక్ గా మారింది. ఇందులోని భాగంగా తాజాగా కదిరి మాజీ ఎమ్మెల్యే సిద్దారెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో తనకు టిక్కెట్ దక్కలేదని ఆక్రోశంతో... సొంత పార్టీ నేతకు వ్యతిరేకంగా పనిచేశారని అంటున్నారు. దీంతో క్రమశిక్షణ కమిటీ సూచనల మేరకు ఆతడిని సస్పెండ్ చేశారు! అయితే... అది సిద్దారెడ్డితోనే ఆగలేదని.. ఆగదని అని తెలుస్తోంది. ఈ లిస్ట్ పెద్దగానే ఉందని అంటున్నారు.ఇలా పార్టీకి వెన్నుపోటు పొడిచిన వారిలో వైసీపీలో చాలా కాలంగా ఉంటున్న నేతలతో పాటు.. పక్క పార్టీల నుంచి వైసీపీలో చేరిన నేతలు కూడా ఉన్నారని... ఎమ్మెల్యే టిక్కెట్ ఆశిస్తే ఎంపీ టిక్కెట్ ఇచ్చారని ఫీలవుతున్న నేతలు కూడా ఉన్నారని తెలుస్తుంది. ఈ జాబితా కాస్త ఎక్కువగా ఉందనే కామెంట్లు వినిపిస్తున్నాయి. తమ అసెంబ్లీ స్థానాల్లో ఇంకో వ్యక్తి (సొంత పార్టీ వారైనా) గెలిస్తే పాతుకుపోతారనే ఆలోచనతో నుంచే ఈ వెన్నుపోటు వ్యవహారం జరిగిందని అంటున్నారు.దీంతో... ఈ విషయాలను సీరియస్ గా తీసుకున్న జగన్... ఒక వారిని పిలిచి, బుజ్జగించి, సన్నాయి నొక్కులు నొక్కి కాలయాపన చేసి, అపనమ్మకంగా కలిసి ప్రయాణం చేయడం కంటే.. ఒక్క దెబ్బతో సస్పెండ్ చేసేస్తే బెటర్ అనే ఆలోచనకు వచ్చారని అంటున్నారు. దీంతో... ఇప్పుడు గుంతలు తీసిన సొంత నేతల వ్యవహారం వైసీపీలో తీవ్ర చర్చనీయాంశంగా మారిందని అంటున్నారు! మరి ఈ జాబితా ఎంత పెద్దగా ఉండనేది వేచి చూడాలి!

## హమ్మయ్య...ఆక్రమణదారుల చెర నుంచి మా స్థలానికి విముక్తి

**ఎన్డీయే కూటమి ప్రభుత్వం వల్ల మాకూ స్వాతంత్రం వచ్చింది**

**ఎన్డీఏ ప్రభుత్వానికి స్థల యజమాని వెంకటేశ్వర రెడ్డి కృతజ్ఞతలు**



**విజయవాడ, పశ్చిమ జూలై 11 : (వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోనిస్థానిక భవానిపురం శివాలయం సెంటర్ వద్ద ఉన్న తమ స్థలాన్ని ఆక్రమణదారులనుండి కాపాడుకునేందుకు వీలు కల్పించిన రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వానికి స్థల యజమాని సామల వెంకటేశ్వర రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. గురువారం సాయంత్రం 42వ డివిజన్ శివాలయం సెంటర్లోనీ తన స్థలం వద్ద మీడియాతో ఆయన మాట్లాడారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం వల్ల ఎట్టకేలకు మాకూ స్వాతంత్ర్యము వచ్చిందని తన ఆనందాన్ని పంచుకొంటూ తాము ఇన్నాళ్లూ పడిన ఇబ్బందులు వివరించారు. తాము గతంలో స్థానిక 42 డివిజన్ కార్పొరేటర్ పి. చైతన్య రెడ్డి మామ సుబ్బారెడ్డి తో కలిసి ఆ ప్రాంతంలో దాదాపు 240 గజాల స్థలాన్ని ముగ్గురం కలిసి కొనుగోలు చేయడం జరిగిందని, ఆ స్థలంలో షాపులు నిర్మించడం జరిగిందని వివరించారు. అయితే తన వాటాకు రావలసిన అద్దెలను ఏనాడు సుబ్బారెడ్డి తనకు ఇవ్వలేదని, పైపెచ్చు ఆ స్థలాన్ని తమకే అమ్మాలని పలుమార్లు బెదిరించాడని చెప్పారు. ఈ విషయమై తాను భవానిపురం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా నాటి వైసిపి ప్రభుత్వ హయాంలో తనకు ఏ మాత్రం న్యాయం జరగలేదని వెంకటేశ్వర రెడ్డి వివరించారు . అలాగే తనపై ఎదురు కేసులు కూడా పెట్టారని చెప్పారు. అయితే రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత తన స్థలం తనకు దక్కిందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ,విజయవాడ ఎంపీ కేసినేని చిన్ని , విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తన వాటా స్థలాన్ని తాను తీసుకున్నానని, అయితే తనకు రావలసిన షాపులు అద్దెలు మాత్రం ఇంతవరకు సుబ్బారెడ్డి ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర రెడ్డి సతీమణి ఆదిలక్ష్మి కూడా పాల్గొని తమ స్థలం తమకు దక్కినందుకు చంద్రబాబు ప్రభుత్వానికి, నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పెళ్లి రోజు సందర్భంగా 'ప్రేమవిందు'(అన్నదానం)



**రెడ్డిగూడెం జులై 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**: రెడ్డిగూడెం మండలం, రెడ్డిగూడెం గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త, "ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ" స్వచ్ఛంద సేవా సంస్థల అధ్యక్షుడు, పాత్రికేయులు చాట్ల విజయకుమార్ - హన్న దంపతుల వివాహ రెండో వార్షికోత్సవం సందర్భంగా తమ తోటి పేదలకు' ప్రేమవిందు' (అన్నదానం) నిర్వహించారు. అనంతరం ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ ఆఫ్ ఫ్రీ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ సెంటర్ లో కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ విధంగా తమ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ప్రేమవిందు పేరుతో అన్నదానం చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమాలను ఇలాగే కొనసాగిస్తూ ఉన్నామనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ గౌరవ సలహాదారుడు ప్రత్తిపాటి పాల్ఇమ్మానుయేలు, కార్యదర్శి మట్ట అన్నామణి, తదితరులు పాల్గొన్నారు.

## వి.ఎం.సి లో జరిగిన నిధుల దుర్వినియోగం పై విచారణ జరిపిస్తాం

■ విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ■ 4వ డివిజన్ లో పలు సిసి రోడ్లకు శంకుస్థాపన ■ నోవోటెల్ హెూటల్ వైపు సర్వీసు రోడ్డు పరిశీలన ■ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకి ఆదేశాలు



**విజయవాడ పశ్చిమ జులై 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగర పాలక సంస్థలో 2014 నుంచి 2019 వరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిధులు మిగలాలని ఆ రోజు చేపట్టిన కార్యక్రమాల వల్లే మిగులు బడ్జెట్ వచ్చింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగానే వున్నపరిస్థితుల్లో కూడా సిసి రోడ్లు నిర్మాణ పనులు చేపట్టడానికి ఆ మిగులు బడ్జెటే కారణమని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. 4వ డివిజన్ లో భారతీ నగర్ 6వ రోడ్ కు, శ్రీనగర్ కాలనీలో వివేకానంద రోడ్ లో నిర్మాణం చేయనున్న సిసి రోడ్లకు గురువారం ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు తో కలిసి కొబ్బరి కాయలు కొట్టి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. భారతీనగర్ 6వ రోడ్ లోని సౌభాగ్య గ్రాండ్ అపార్ట్మెంట్స్ వాసులు సిసి రోడ్ శాంక్షన్ చెప్పినందుకు ఎంపి కేశినేని శివనాథ్ , ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ , కార్పొరేటర్ జాస్తి సాంబశివరావులను శాలువాలతో సత్కరించారు. వివేకానంద రోడ్ లో సిసి రోడ్ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు వచ్చిన ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ లను టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పరకాల పట్టాభిరామ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకు విజయవాడ నగర పాలక సంస్థ ఎంత బ్రహ్మాండంగా పనిచేసిందో తెలుసు. నగరంలో ఎన్నో చక్కటి రోడ్లు నిర్మించుకోవటం జరిగింది. జగన్ పాలనలో ఒక తట్టెడు మట్టి కూడా వేయలేదు. 2019 నుంచి 2023 వరకు నగరపాలక సంస్థలో నిధుల దుర్వినియోగం జరిగింది. దాని పై కూడా విచారణ జరగాలి..త్వరలోనే విచారణ జరిపిస్తామన్నారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ నుంచి నిడమానరు వరకు ప్లై ఓవర్ నిర్మాణం జరగబోతుంది. దానికి సంబంధించి టెండర్లు కూడా పిలవబోతున్నామని తెలిపారు. ఈ ప్లై ఓవర్ నిర్మాణం జరిగితే నగర వాసుల ట్రాఫిక్ కష్టాలు చాలా వరకు తీరతాయన్నారు.

**నిర్మాణ పనులు జాప్యం చేస్తే సహించను:** అలాగే నోవోటెల్ వైపు గల సర్వీస్ రోడ్ పనులను ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు, 4వ డివిజన్ కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు,ఎన్.హెచ్.ఎ.ఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ పార్వతీశం, ఎ.డి శివప్రసాద్, ఎ.ఈ మురళీకృష్ణతో కలిసి పరిశీలించారు. పనుల జాప్యం గురించి కాంట్రాక్టర్ రాఘవేంద్రను ఎంపి కేశినేని శివనాథ్ అడగ్గా విద్యుత్ స్తంబాల మార్పు పనులు పెండింగ్ వుందని తెలిపారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ పార్వతీశం జరుగుతున్న పనులు ఏ దశలో వున్నాయో వివరించారు. విద్యుత్ అధికారులకు సమన్వయ లోపం లేకుండా పనులు ఆలస్యం చేయకుండా ఐదు రోజుల్లో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఇన్‌చార్జ్ డాక్టర్ ఎ.మహేష్, జోనల్ కమిషనర్ -3 ఎస్.శివరామకృష్ణ, ఈఈ-3 జి. సామ్రాజ్యం, కార్పొరేటర్లు ముమ్మనేని ప్రసాద్, చెన్నుపాటి ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి పైపులైన్లు బాగు చేయాలని ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలు

■ యుద్ధ ప్రాతిపదికన 47వ డివిజన్లో మంచినీటి పైపు లైన్లకు మరమ్మతులు

■ సకాలంలో స్పందనపై స్థానికుల హర్షం



**విజయవాడ పశ్చిమ, జూలై 11.(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇటీవల మంచినీటి పైపు లైన్లకు సంబంధించిన సమస్యలపై కార్పొరేషన్ అధికారులకు విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి తగు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. నియోజకవర్గంలో త్రాగునీటి పైపులైన్లు అని సక్రమంగా ఉన్నాయా ..లేవా.. అని ఎమ్మెల్యే ఆరా తీశారు. పలు ప్రాంతాల్లో త్రాగునీటి పైపులైన్ల సమస్య నెలకొని ఉందని స్థానికుల నుంచి వచ్చిన విన్నపాలు సేకరించి సంబంధిత అధికారులకు తెలియజేశారు. 47 వ డివిజన్ కె ఎల్ రావు నగర్ ప్రాంతంలో చిన్న చర్చి , అడ్డ రోడ్డు ప్రాంతంలో మంచినీటి పైపులు సమస్య ఉందని సంబంధిత పైపులైన్లు కు మరమ్మత్తులు చేయించాలని 47 వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మక్కెన భాస్కర్ కుమార్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సుజనా చౌదరి సంబంధిత అధికారులకు త్రాగునీటి పైపులైన్లు కు మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. కార్పొరేషన్ సిబ్బంది కే ఎల్ రావు నగర్ చిన్న చర్చి అడ్డ రోడ్డు ప్రాంతంలో త్రాగునీటి పైపులైనుకు సంబంధించి మరమ్మతులు చేపట్టారు. స్థానికులు తమ సమస్యపై సకాలంలో స్పందించి పరిష్కరించిన సుజనా చౌదరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే హర్షం వ్యక్తం చేశారు.

## ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీ

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గీత భాయి!!!**




**మచిలీపట్నం జులై 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం గురువారం ప్రపంచ జనాభా దినోత్సవ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ జి. గీతాబాయి జిల్లా కార్యాలయం నుండి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ సందర్భంగా నాయుడు బడ్డీ సెంటర్ నందు మానవహారం ఏర్పాటు చేసి మాట్లాడుతూ 1990 నుండి ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవం పాటించుట జరుగుతుందనియు జనాభా పెరుగుదల, పర్యావరణం మరియు అభివృద్ధికి వాటి సంబంధాలు సంబంధిత సమస్యలపై ప్రపంచ స్టేట్ హెూల్డర్ల యొక్క దృష్టిని కేంద్రీకరించడానికి చేసే ప్రయత్నంలో ఇది ఒక భాగమే. ఆరోగ్య సంరక్షణను అందించటానికి జనాభా సమాచారాన్ని సేకరించుట, విశ్లేషించుట దానిని ఉపయోగించుటలో ప్రాముఖ్యతను వివరించినారు. జనాభాకు సంబంధించిన లైంగిక పునరుత్పత్తి ఆరోగ్యమును మెరుగుపరుచుట జరుగుతుందని, తల్లి, బిడ్డ శ్రేయస్సుకోసం సరైన సమయంలో గర్భధారణ బిడ్డకు బిడ్డకు మధ్య అంతరము అనే నినాదం ను క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించవలసినదిగా వైద్య ఆరోగ్య సిబ్బందిని కోరడమైనది. పెరుగుతున్న జనాభా వలన గర్భధారణ ప్రసవ సమయంలో మహిళలు ఎదుర్కొనే సమస్యలపై అవగాహన, కుటుంబ నియంత్రణ ,లింగ సమానత్వం తల్లుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించవలసినదిగా తెలియజేసినారు. పరిమిత కుటుంబం కొరకు బిడ్డకు బిడ్డకు మధ్య వ్యవధి ఉ ండటానికి కావలసిన కుటుంబ నియంత్రణ పద్ధతులు పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందనిరి ముఖ్యంగా పురుషులు శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతి అయిన వసెక్టమీ పాటించేటట్లు, తాత్కాలిక పద్ధతులు పిపి అయుసిడి ,అంతర ఇంజక్షన్లు, మాలా డి ,ఛాయా వంటి గర్భనిరోధక మాత్రలు గురించి ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి ఆచరించుడినట్లు చేయుట జరుగుతుందని తెలియజేసినారు ఈ ర్యాలీ జిల్లా కార్యాలయం నుండి ప్రభుత్వ సాధారణ వైద్యశాల మచిలీపట్నం వరకు నిర్వహించడం జరిగింది ఈ ర్యాలీలో బి శివ సాంబి రెడ్డి హెచ్ ఈ ఈ ఓ బి .రాజేంద్ర కుమార్ హెచ్ ఈ జిల్లా మలేరియా విభాగం సిబ్బంది, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల బోధనా సిబ్బంది, నర్సింగ్ విద్యార్థునులు ప్లే కార్డులు ధరించి పాల్గొన్నారు.

## శ్రీ కనకదుర్గమ్మ సన్నిధిలో రాష్ట్ర మంత్రి వసంశెట్టి సుభాష్ కుటుంబం



**విజయవాడ పశ్చిమ జులై 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక మరియు ఉపాధి శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కుటుంబసభ్యులతో కలిసి శ్రీ అమ్మవారి దర్శనార్థం ఆలయమునకు విచ్చేయగా ఆలయ కార్యనిర్వాహణాధికారి కె ఎస్ రామరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, శ్రీఅమ్మవారి దర్శనం కల్పించారు.అనంతరం వీరికి వేదపండితులు వేదాశీర్వచనము చేయగా కార్యనిర్వాహణాధికారి వారు అమ్మవారి శేషవస్త్రము, ప్రసాదము, చిత్రపటంను అందజేశారు.

## మధ్యాహ్న భోజన పథకం సజావుగా అమలు చెయ్యాలి

■ జిల్లా కలెక్టర్!!!



**మచిలీపట్నం జులై 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం గురువారం జిల్లాలోని అన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం సజావుగా అమలు జరపాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు గురువారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లోని జిల్లా విద్యాశాఖ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలోని పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం, యాప్ తీరుతెన్నులను జిల్లా విద్యాధికారి తహేరా సుల్తాన్ ను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పథకానికి అందుతున్న బియ్యం, నూనె, కందిపప్పు, గుడ్లు, చిక్కీలు తదితర వస్తు సామాగ్రి వాటి వినియోగం విద్యార్థుల హాజరు ఎంతమంది విద్యార్థులకు గానూ ఎంతమంది భోజనం తింటున్నారు, ఎంతమంది తినడం లేదు, ఎందుకు తినడం లేదు తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లో ఏమైనా కావలసిన పనులకు సంబంధించి సిఎస్ఆర్ నిధులతో పూర్తి చేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో భోజన పథకం సరిగా అమలు అవుతుందా లేదా క్రమం తప్పకుండా పాఠశాలలను ఆకస్మిక తనిఖీలు చేసి పరిశీలించాలన్నారు. ఎంఈఓ లతో ప్రత్యేకించి ఒక వాట్సాప్ గ్రూపు సిద్ధం చేసి ఎప్పటికప్పుడు సూచనలు జారీ చేస్తామన్నారు. వారితో త్వరలో ఒక వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి విద్యావ్యవస్థను పటిష్ట పరుస్తామన్నారు. ఈ తనిఖీలో జిల్లా విద్యాధికారి తోపాటు ఏడీలు ఎం ఏ అజీజ్, మనోహర్ నాయక్, పర్యవేక్షకులు పవన్ కుమార్, సలీం, సముద్రేశ్వరరావు తదితర సిబ్బంది పాల్గొన్నారు

## తాగునీటి కలుషిత నివారణ చర్యలు అత్యవసరంగా చేపట్టాలి.

■ 50 వడివిజన్ కార్పొరేటర్ బోయ సత్యబాబు డిమాండ్



**విజయవాడ పశ్చిమ జులై 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 50వ డివిజన్లో కార్పొరేటర్ బోయి సత్యబాబు గురువారం క్వారీ ,మహంతపురం, గొల్లపాలెం గట్టు ప్రాంతంలో పర్యటించారు.ఖాదర్ వీధిలో గత 20 రోజుల క్రితం మంచినీటి స్కవర్ పాయింట్ క్లీనింగ్ కోసం ఓపెన్ చేసి ఇంజనీరింగ్ సిబ్బంది వదిలివేయడం వల్ల మురికి గుంట గా మారి మురుగునీళ్లు పైపులైన్ ద్వారా కలుషితం మరియు తాగునీరు ప్రజల ఆరోగ్యానికి ప్రమాదకరంగా మారుతుందని తెలిపారు. గొల్లపాలెం గట్టు రోడ్లో కాలువలో నీరు వాటర్ పైపులు కలుస్తున్న విషయమై అధికారులకు ఫిర్యాదు చేయగా పనులు ప్రారంభించారు. ఈ విషయమై కమిషనర్ కి గురువారం ఫిర్యాదు చేయడం జరిగింది. మరియు అబ్దుల్ ఖాదర్ వీధిలో బోరింగ్ రిపేర్లు చేయవలసిందిగా క్వారీలోలీకేజీ పైపులు, బోరింగ్ మార్పు చేయవలసిందిగా అధికారులకి తెలియపరచడం జరిగింది.మేకల వారి వీధి స్కావర్ పాయింట్ క్లీన్ చేయవలసిందిగా డిమాండ్ చేశారు.

## త్రాగనీటి సరఫరాని నిరంతరం పర్యవేక్షిస్తుండండి

**ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ ఏ మహేష్ అధికారులకు ఆదేశాలు**



**విజయవాడ పశ్చిమ జులై 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ డాక్టర్ ఏ మహేష్ గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా చిట్టినగర్ బూస్టర్ పంప్ హౌస్, కేఎల్ రావు హెడ్ వాటర్ 55వర్క్స్,56 డివిజన్ మరియు ఏ పి ఐ ఐ సి కాలనీ లో పర్యటించి అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ముందుగా చిట్టి నగర్ లో ఉన్న బూస్టర్ పంపును పరిశీలించారు. ప్రజలకు త్రాగునీటి సరఫరా లో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అధికారులకు అదేశాలు ఇచ్చారు.తదుపరి కేఎల్ రావు హెడ్ వాటర్ వర్క్స్ లో చీఫ్ ఇంజనీర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లతో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం 56వ డివిజన్లో క్షేత్రస్థాయిలో పర్యటించి ఇంటింటిలో నీటి నమూనాలను సేకరించి క్లోరిన్ రెసిడ్యుఅల్ పరీక్షలను నిర్వహించారు.నీటి సరఫరా చేసే ఏ ప్రదేశంలో అయినా ఎటువంటి కలుషితం లేకుండా నిరంతరం పరీక్షలు నిర్వహించేటట్లుగా ఎప్పటికప్పుడు పటిష్టంగా పర్యవేక్షణ చేస్తూ సైడ్ డ్రైన్ లల్లో త్రాగునీటి పైపులు కలవకుండా అసిస్టెంట్ ఇంజనీర్లు జూలై 20 కల్లా తమ పరిధిలో ఎటువంటి త్రాగునీటి పైప్లైన్లు డ్రైన్ ల వద్ద కలుషితం జరగటం లేదని ధ్రువీకరించాలని, అసిస్టెంట్ ఇంజనీర్ల దగ్గరుండి సేకరించిన ఆ ధ్రువీకరణ పత్రం ని, డీ ఈ లు నిర్ధారించాలని, వాటిని చివరిగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నుండి చీఫ్ ఇంజనీర్ వరకు అందరు ధృవీకరించి ఆ పత్రాలను సమర్పించాలని అన్నారు.ధ్రువీకరించిన తర్వాత ఎక్కడైనా సరే డ్రైన్ లో త్రాగునీటి పైపులైన్లు కనబడితే కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.తదుపరి ఏ పి ఐ ఐ సి కాలనీలో పర్యటించి పారిశుధ్య నిర్వహణ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పారిశుద్ధ్యని నిర్వహణ ఎప్పటికప్పుడు సరిగ్గా నిర్వహించాలని. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని. కాలువల్లో పూడికలను ఎప్పటికప్పుడు తీసివేయాలని ప్రజా ఆరోగ్య సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. ఈ పర్యటనలో కమిషనర్ తో పాటు చీఫ్ ఇంజనీర్ ఎం ప్రభాకర్ రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వన్ ఏ ఎస్ ఎన్ ప్రసాద్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ వన్ డాక్టర్ సురేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# వార్డు సచివాలయాల్లో ఇంకా ఏర్పాటు చేయని సి ఎమ్,డిప్యూటీ సీఎం ఫోటోలు

## మాజీ సి ఎమ్ జగన్మోహన్ రెడ్డి పై ఇంకా వదులుకోలేని అతి ప్రేమా.... నిర్లక్ష్యమా.......

## 127 వ,సచివాలయంలో సి ఎమ్ డిప్యూటీ సీఎం ఫోటోలు ఏర్పాటు చేసిన తిరుపతి దంపతులు



**విజయవాడ పశ్చిమ జులై 11 :(వార్తా ప్రభ ప్రతినిధి )**రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఫొటోలు విధిగా ఏర్పాటు చేయాలనే ఆదేశాలకు కొంతమంది తిలోదకాలు ఇస్తున్నారు. రాష్ట్రంలో సైకో పాలనకు చరమగీతం పాడిన తరువాత కూడా కొందరు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై వున్న అతి ప్రేమను వదులుకోలేక పోతున్నారని 42 వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షురాలు తిరుపతి అనూష సురేష్ ఘాటుగా విమర్శించారు. 127 వ సచివాలయంలో తిరుపతి సురేష్, అనూష దంపతులు గురువారం యుద్ధప్రాతిపదికన సి ఎమ్ డిప్యూటీ సీఎం ఫొటోలు ఏర్పాటు చేశారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని చాలా సచివాలయాల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,డిప్యూటీ ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఫొటోలు ఏర్పాటు చేయలేదు. ఈ విషయంపై జనసేన పార్టీ నాయకులు తిరుపతి సురేష్, తిరుపతి అనూష దంపతులు సచివాలయం సిబ్బంది నిర్లక్ష్యం పై ఘాటుగా విమర్శించారు. నగర పాలక సంస్థ అధికారులు తమకు సి ఎమ్ డిప్యూటీ సీఎం ఫొటోలు ఇంకా ఇవ్వలేదనే సమాధానం ఇస్తున్న సచివాలయం సిబ్బంది మాటల్లో ఎంత నిజముందో ప్రభుత్వ అధికారులు నిగ్గుతీయాలని తిరుపతి దంపతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమం లో పెద్ది సతీష్, తిరుమరెడ్డి గణేష్,తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు బాధ్యతతో పనిచేయాలి, ప్రజలకు జవాబు దారీగా ఉండాలి

## – సాంఘిక సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి డా.డోలా బాల వీరాంజనేయ స్వామి సమీక్ష సమావేశం

## –ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల భర్తీ, రూల్ ఆఫ్ రిజర్వేషన్ తదితర అంశాలపై అధికారులతో చర్చించిన మంత్రి



**అమరావతి జులై 11 :(వార్తా ప్రభ ప్రతినిధి):** అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని, ప్రజలకు జవాబుదారీగా ఉండాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. గురువారం నాడు వెలగపూడి లోని సచివాలయంలో సాంఘిక సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ, ఉద్యోగాల నియామకాల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ తదితర అంశాలపై మంత్రి అధికారులతో చర్చించారు.కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ నియామకాల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలుపై సాధ్య సాధ్యాలు పరిశీలించాలని మంత్రి అధికారులకు సూచించారు. అధికారులు బాధ్యతతో పనిచేయాలి, ప్రజలకు జవాబుదారీగా ఉండాలని వచ్చిన ప్రతి ఫిర్యాదు పరిష్కరించాలని అన్నారు. ప్రజలు ఇచ్చిన ఫిర్యాదు ఏ స్థాయిలో ఉందో తెలుసుకునేలా వారికి సమాచారం అందేలా చూడాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఉద్యోగుల సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని మంత్రి అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి కె హర్షవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# యువత ప్రమాదాలకు దూరంగా ఉండాలి హెల్మెట్ ధరించాలి

## ట్రాఫిక్ రూల్స్, హెల్మెట్ వినియోగం పై అవగాహనపై సదస్సు







**విజయవాడ పశ్చిమ జులై 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**యువతరం ట్రాఫిక్ రూల్స్‌ను దిక్కరించి ప్రమాదాల బారిన పడవద్దని, తమ విలువైన ప్రాణమాలను బలిపెట్టవద్దని విజయవాడ పోలీస్ కమిషనరేట్ అడిషనల్ డీసీపీ (ట్రాఫిక్) డీ ప్రసాద్ అన్నారు. అన్నారు. విజయవాడ సిటీ పోలీసు, కాకరపర్తి భావనారాయణ కళాశాల, మండల న్యాయ సేవాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహనా కార్యక్రమాన్ని గురువారం ఆ కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన అడిషనల్ డీసీపీ డీ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో యువత అత్యధికంగా రోడ్డు ప్రమాదాల బారిన పడుతుందన్నారు. యువత తమ వయస్సు రీత్యా వచ్చిన ఉత్సాహంతో ట్రాఫిక్ రూల్స్‌ను పక్కనపెట్టి నిర్లక్ష్యంగా వ్యవహరించటం వలన తమ విలువైన ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని చెప్పారు. రోడ్డు ప్రమాదాల్లో 15 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన యువకులే అత్యదికంగా ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని చెప్పారు. దానివలన ఆ కుటుంబంలోని తల్లిదండ్రుల మనోవ్యధను ఎవరూ తీర్చలేరన్నారు. తమ కుమారుడు మరణిస్తే ఆ కుటుంబం తెరుకోవటానికి చాలా సమయం పడుతుందన్నారు. కేవలం ఆ కుటుంబమే కాకుండా యువత అభ్యున్నతిపైన ఆధారపడిన దేశాభివృద్ధి సైతం కుంటుపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ నిబంధనలను పాటించాలన్నారు. తప్పనిసరిగా నాణ్యత కలిగిన హెల్మెంట్‌ను వినియోగించాలన్నారు. హెల్మెట్ వాడకపోవటం వలన సగానికిపైగా మరణాలు సంభవిస్తున్నాయని గుర్తు చేశారు. మంగల లీగల్ సర్వీసెస్ కమిటీ లీగల్ సర్వీసెస్ ఆఫీసర్ పీ రాము మాట్లాడుతూ మోటారు వెహికల్‌కు సంబంధించి నూతన చట్టాలను మరింత కట్టుదిట్టం చేశారన్నారు. నిబంధనలను ఉల్లంఘించి చట్టాలను అతిక్రమిస్తే భారీ జరిమానాలను విధించటం జరుగుతుందన్నారు. అయితే జరిమానాల కన్నా విలువైన ప్రాణాలను రోడ్డు ప్రమాదాల బారిన పడి బలితీసుకోవద్దని సూచించారు. చట్టాల ఏమి చెబుతున్నది విద్యార్థులకు వివరించారు. ఏసీపీ వెస్ట్ (ట్రాఫిక్) బీ జనార్ధనరావు మాట్లాడుతూ విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలను పాటించటం ద్వారా సమాజానికి మేలు చేసినవారవుతారన్నారు. నిబంధనలను పాటించి మీకు, మీ ఎదుటి వారికి ప్రమాదాలను నివారించాలని సూచించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు అధ్యక్షత వహించారు. ట్రాఫిక్ సీఐలు బీ వెంకటేశ్వరరావు, ఆర్ సూర్యభాస్కర్‌లు మాట్లాడారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవోలు ఎన్ సాంబశివరావు, డీ పవన్‌కుమార్, కల్మాబేగం, ఎన్‌సీసీ ఆఫీసర్ టీ విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షన్ అభియాన్ లో భాగంగా పరిసరాలను శుభ్రంగా ఉంచుకుందాం

## – 49 వ,డివిజన్ కార్పొరేటర్ బుల్లా విజయ్ కుమార్



**విజయవాడ పశ్చిమ జులై 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 49 వ,డివిజనులో గురువారం స్వచ్ఛ సర్వేక్షన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. రోగాలను తరిమికొడదాం అనే కార్యక్రమం 49 వ డివిజన్ లోని మట్ట లాజరస్ నగరపాలక పాఠశాలలో స్థానిక కార్పొరేటర్ బుల్లా విజయకుమార్ శ్రీకారం చూడుతూ విద్యార్థులకు తమ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రం గా ఉంచుకోవాలని రేపటి మీ బంగారు భవిష్యత్ కు ఆరోగ్యమే మహాభాగ్యం అని ఈ వర్షాకాలంలో సీజనల్ గా వచ్చే మలేరియా, డఏరియా, కలరా, చికెన్ గున్యా తదితర వ్యాధులు నుండి సురక్షితంగా ఉండాలంటే రోడ్లు, వీధులు, మురుగు నీటి కాలువలలో చెత్తను వేయరాదని ఈ వ్యాధులకు కరకాలైన దోమలను నిర్మూలించాలని, వర్షపు నీటిని పాత కుండీలు, కుండలలో, టైర్లలో లేకుండా పరిసరాలను స్వచ్ఛంగా ఉంచేలా విద్యార్థుల తల్లీ తండ్రులకు జాగృతి చేశారు అలానే నగరపాలక సంస్థ ఫాగింగ్ కార్యక్రమం కూడా చేపట్టిందని నగర పౌరులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను డివిజన్ గడప గడప కు వెళ్లి కరపత్రాలద్వారా తెలియపర్చడమైనది... ఈ కార్యక్రమం లో ఏ ఎమ్ హెచ్ ఓ కాజా సురేష్ బాబు, శానిటరీ సూపర్వైజర్ ఓబులేశ్వరావు, శివరాంప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ కృష్ణ సచివాలయ సిబ్బంది జమీల్, రాహుల్, చిన్ని, ప్రసాద్ ,ఏ ఎన్ ఎమ్ లు వేమూరి రత్నకుమారి, సునీతా,రాజ్యలక్ష్మి, ఉమెన్స్ ప్రోటాకషన్ భారతి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సిబ్బంది, డివిజన్లోని పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో .

# 42 డివిజన్ లో చెత్తాచెదారం తొలగించిన శానిటేషన్ సిబ్బంది



**విజయవాడ పశ్చిమ, జూలై 11.(వార్తా ప్రభ ప్రతినిధి)**నియోజకవర్గంలో పారిశుద్ధ్య సమస్యలు లేకుండా చేయాలని శానిటేషన్ అధికారులకు విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి తగు ఆదేశాలు జారీ చేశారు. 42వ డివిజన్లో ఉన్న చెత్త చెదారం, పారిశుద్ధ్య సమస్యల తోపాటు, ఈ ప్రాంతంలో దోమలు తీవ్రత ఎక్కువగా ఉందని స్థానికులు జనసేన నాయకులు తిరుపతి అనూష సురేష్ దృష్టికి తీసుకువచ్చారు. స్థానిక ఎమ్మెల్యే సుజనా చౌదరికి ఈ సమస్య పరిష్కరించాలని జనసేన నాయకులు తిరుపతి అనూష సురేష్ కోరటం జరిగింది. సంబంధిత సమస్యను పరిష్కరించాలని కార్పొరేషన్ సిబ్బందికి ఎమ్మెల్యే ఆదేశాలు ఇచ్చారు. కార్పొరేషన్ సిబ్బంది 42 డివిజన్లోని పేరుకుపోయిన చెత్తాచెదారం తో పాటు ఆ ప్రాంతాన్ని శుభ్రపరిచే కార్యక్రమం చేపట్టారు.తమ సమస్య పరిష్కరించినందుకుగాను స్థానికులు ఎమ్మెల్యే సుజనా చౌదరికి తిరుపతి అనూషకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# గుంటుపల్లి వ్యాగన్ వర్క్ షాపు వద్ద సంఘ ధర్నా





**ఇబ్రహీంపట్నం జూలై 11(వార్తా ప్రభ ప్రతినిధి):–** కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఎన్ఎఫ్ఐఆర్ అండ్ సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ జనరల్ సెక్రటరీ డాక్టర్ మర్రి రాఘవయ్య పిలుపు మేరకు గుంటుపల్లి రైల్వే వ్యాగన్ వర్క్ షాపు మెయిన్ గేటు ఎదుట కార్మికులు గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచి కార్యదర్శి, సీడబ్ల్యూసీ మెంబర్, డివిజన్ సహాయ కార్యదర్శి గద్దా సురేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల న్యాయమైన కోర్కెలను తీర్చకుండా, కార్మిక సమస్యలను తుంగలో తొక్కి కాలయాపన చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అపరిష్కృత సమస్యలు పరిష్కరించకుంటే నిరంతరం పోరాటం చేస్తామని హెచ్చరించారు. ముఖ్యంగా కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక సంక్షేమమే సంఘ్ ప్రధాన ధ్యేయమన్నారు. ఓబీసీ అసోసియేషన్ చైర్మన్ ప్రసాద్, కోశాధికారి రాజేష్ ఖన్నా, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు సంఘీభావం తెలిపారు. సంఘ్ బ్రాంచ్ అధ్యక్షుడు పామర్తి శివ నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వర్కింగ్ చైర్మన్ దాసరి డేవిడ్ రాజు, కోశాధికారి విమల్ సాయి, అసిస్టెంట్ సెక్రటరీ గూడల్లి సుధాకర్, ఎస్.బోయాజ్, లాలియా నాయక్, ఆర్.నాగమద్దయ్య, ఎం.డి.రబ్బాని, కె.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖాజీ మాన్యం లో డ్రైనేజీ పై ఆక్రమణ తొలగింపు

## – డ్రైనేజీలు ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదు.....

## – మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్



**ఇబ్రహీంపట్నం జూలై 11(వార్తా ప్రభ ప్రతినిధి):–**కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని డ్రైనేజీల ఆక్రమణలపై ఉక్కు పాదం మోపారు మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్. ఇందులో భాగంగా ఇబ్రహీంపట్నం డాక్టర్ ఎన్టిపిఎస్ రోడ్ లోని యాజమాన్యంలో గురువారం నాడు డ్రైనేజీల పై ఆక్రమణలు తొలగించారు.. ముందుగా సమాచారం ఇచ్చామని స్పందించకపోవడంతో నేడు జెసిపి తో ఆక్రమణలు తొలగిస్తున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో మరికొన్ని ఆక్రమణలను గుర్తించామని త్వరలో పూర్తిగా డ్రైనేజీల ఆక్రమణలు తొలగిస్తామని అన్నారు. డ్రైనేజీలను అక్రమిస్తే ఉపేక్షించేది లేదని, చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వర్షాకాలం వస్తుండడంతో, డ్రైనేజీలకు పూడికలు తీయించే కార్యక్రమం చేపట్టామని, డ్రైనేజీలలో నీరు నిలవడం వల్ల రోగాలు వ్యాపించే అవకాశం ఉందని, అందుకు ప్రజలు కూడా సహకరించాలని కోరారు.ఆక్రమణల తొలగింపుతో ఖాజీ మాన్యంలో భవన యజమానులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు, ఇష్ట రాజ్యాంగా జెసిబి తో పగలగొట్టడం నష్టపోతున్నామని, కొంత సమయం ఇవ్వాలని కోరారు. పలుమార్లు తెలిపిన యజమానుల్లో స్పందన రాకపోవడంతో నేడు తొలగింపు చేపట్టమని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు. కమిషనర్ తో పాటు టౌన్ ప్లానింగ్ అధికారి ప్రసాద్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిమ్రా ఫార్మసీ కళాశాలలో ప్రపంచ జనాభా దినోత్సవం



**ఇబ్రహీంపట్నం జూలై 11(వార్తా ప్రభ ప్రతినిధి): –**నిమ్రా ఫార్మసీ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ జనాభా దినోత్సవం ను గురువారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రపంచ జనాభా పెరుగుదల, ఆరోగ్య సంరక్షణ, లింగ సమానత్వం, పేదరికం నిర్మూలన వంటి అంశాలపై సేమినార్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా డాక్టర్ అబ్దుల్ బాజీ పాల్గొని ప్రసంగించారు. జనాభా పెరుగుదల వలన ఆర్థిక వ్యవస్థ తప్పై ప్రభావం చూపుతుందని, దానిని ఎలా అధిగమించాలో, ఎలా ఎదుర్కోవాలో అనే అంశాలను క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జనార్దన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చంద్రశేఖర్, రవికుమార్ ఇతర అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.


**మహారాజశ్రీ రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి, విజయవాడ వారి కోర్టులో**

ఇ.పి. నెం. 86/2019
ఇన్
ఓ.ఎస్. నెం. 1480/2014

బిట్వీన్ :-
దేసు సత్యనారాయణ
... డిక్రీ హోల్డర్/వాది
మరియు
మల్లెమూడి శ్రీకాంత్
... జడ్జిమెంట్ డెటార్/ప్రతివాది

పై నెంబరు దావాలో శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు సదరు జడ్జిమెంట్ డెటార్/ప్రతివాది అయిన మల్లెమూడి శ్రీకాంత్ గారికి చెందిన ఈ దిగువ తెలిపిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని ది. 02-08-2024వ తేదీన ఉదయం గం. 10-30 ని.లకు శ్రీ కోర్టు వారి సమక్షములో వేలం జరుపబడును. కావలసిన వారు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై శ్రీ కోర్టు వారి సమక్షములో వేలం పాట పాడు కొనవచ్చును. (వేలం షరతులకు లోబడి).

**షెడ్యూలు** : కృష్ణా జిల్లా, విజయవాడ సబ్ రిజిస్ట్రార్ వారి కార్యాలయములో దస్తావేజు నెం. 3439/2008గా ది. 17-11-2008వ తేదీన రిజిస్టర్ అయిన తనఖా దస్తావేజు దాఖలా ఖాళీ నివేశన స్థలమైన విజయవాడ రూరల్, రామవరప్పాడు గ్రామ ఆర్.ఎస్. నెం. 84/3 & 84/4లో చేరిన 193.6 చ.గ.ల ఖాళీ నివేశన స్థలమునకు **హద్దులు :**
తూర్పు : నాగమోతు అచ్చమ్మ గారి స్థలం.
దక్షిణం : బజారు, పడమర : 12 అడుగుల రోడ్డు, ఉత్తరం : మల్లెమూడి అరుణ కుమారి గారి ఆస్తి.
డిక్రీ హోల్డరు విలువ : రూ. 15,48,800/-
అమీనా విలువ : రూ. 13,00,000/-
మార్కెట్ విలువ : రూ. 17,81,120/-
**వేలం జరుగు తేది : 02-08-2024**

**ఒగ్గు గవాస్కర్, ఒగ్గు సుజాత**
న్యాయవాదులు
5వ లైన్, న్యూ అయోధ్యనగర్, విజయవాడ-03.
సెల్ : 9248144399.
11-7-2024


# ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం



**విజయవాడ పశ్చిమ జులై 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అభివృద్ధి పథంలో పయనిస్తున్న భారతదేశానికి కొత్త కుటుంబ ప్రణాళిక అనేది ప్రతి దంపతులకు గర్వకారణం నినాదంతో జరిగిన ప్రపంచ జనాభా దినోత్సవ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన, జేసీ సంపత్ కుమార్, డీఆర్‌వో వి.శ్రీనివాసరావు తదితరులు వైద్య ఆరోగ్య శాఖ రూపొందించిన ప్రత్యేక గోడపత్రికను ఆవిష్కరించారు. ఆరోగ్యకర కుటుంబ నియంత్రణ పద్ధతులు అవలంబించిన దంపతుల్లో లక్కీ డీప్ నిర్వహించి గుర్తించిన విజేతలకు నగదు బహుమతులు ప్రకటించారు. ప్రతి జంటకూ రూ. 5 వేలు చొప్పున బహుమతిగా ఇవ్వడం జరుగుతుంది. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డాక్టర్ ఎం.సుహాసిని, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, డీసీహెచ్ఎస్ డా. బీసీకే నాయక్, డీఐవో డాక్టర్ అమృత, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ఇందుమతి తదితరులు పాల్గొన్నారు.

# సమష్టి భాగస్వామ్యంతో జిల్లా సమగ్రాభివృద్ధికి కృషిచేద్దాం

## ■ జాతీయ రహదారుల పెండింగ్ పనుల సత్వర పూర్తికి కృషిచేయాలి ■ డయేరియాకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు. తండాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం ■

## విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)



**విజయవాడ పశ్చిమ జులై 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అధికారులు, ప్రజాప్రతినిధుల సమష్టి భాగస్వామ్యంతో జిల్లా సమగ్రాభివృద్ధికి కృషిచేద్దామని, సరైన ప్రణాళికలతో నిధుల సక్రమ వినియోగంతో మంచి ఫలితాలు వస్తాయని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు.గురువారం విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), జిల్లా కలెక్టర్ డా. జి.సృజన.. జాతీయ రహదారులు, వైద్య ఆరోగ్య శాఖ, గ్రామీణ నీటి సరఫరా, జీజీహెచ్ కార్యకలాపాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎన్‌హెచ్ఏఐకు సంబంధించి పెండింగ్ ప్రాజెక్టులు, డీపీఆర్, సర్వీసు రహదారులు, విస్తరణ పనుల పూర్తికి ఎదురవుతున్న సమస్యలు తదితరాలపై చర్చించారు. అదే విధంగా జిల్లాలో డయేరియాకు అడ్డుకట్ట వేసేందుకు ప్రణాళికాయుతంగా తీసుకుంటున్న చర్యలు, ఎ.కొండూరు డయాలసిస్ కేంద్రం సేవలుబీ జల జీవన్ మిషన్ పనులు, పైపులైన్ల మరమ్మతులు, ఓహెచ్ఎస్ఆర్‌ల స్థితిగతులు తదితరాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ విజయవాడ బైపాస్ పనుల సత్వర పూర్తికి అవరోధంగా ఉన్న హైటెన్షన్ లైన్ల మార్పు పనులను వీలైనంత త్వరగా పూర్తిచేయాలని, పరిహారం చెల్లింపు ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలన్నారు. నగర ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు వీలుగా ఎన్‌హెచ్–16లో మహానాడు రోడ్డు నుండి నిడమనూరు వరకు మెగా ఫ్లైఓవర్‌కు సంబంధించి సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) రూపకల్పనపై దృష్టిసారించాలన్నారు. ఎ.కొండూరు ప్రాంత ప్రజలకు కిడ్నీ సమస్యలు ఎదురుకాకుండా ఉండేందుకు శాశ్వత పరిష్కారం దిశగా తాగునీటి వ్యవస్థల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని.. ఎ.కొండూరు డయాలసిస్ కేంద్రం ద్వారా మెరుగైన సేవలు అందించేందుకు కృషిచేయాలన్నారు. సేవలు అవసరమైన వారిని గుర్తించి.. పూర్తిస్థాయిలో సేవలందించాలన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో జల్ జీవన్ మిషన్ కింద చేపట్టిన పనులపై సమీక్షించారు. తాగునీటి సరఫరా పనులకు సంబంధించి డీపీఆర్‌లు కూడా తయారు చేయాలని సూచించారు. ఎన్ఆర్ఈజీఎస్, ఎంపీల్యాడ్స్, సీఎస్ఆర్ నిధుల వినియోగంతో తాగునీరు, డ్రెయినేజీ వ్యవస్థల మెరుగుతో ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నారు. పాడైన పైపులైన్లు, ఓహెచ్ఎస్ఆర్‌ల తక్షణ మరమ్మతుల పనులకు సంబంధించి చర్యలు తీసుకోవాలన్నారు.సమావేశంలో దృష్టికి వచ్చిన అంశాల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ డా. జి.సృజన తెలిపారు. త్వరలో అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, సమస్యల పరిష్కారానికి కృషిచేయనున్నామన్నారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ వి.సంపత్ కుమార్, డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, విజయవాడ ఆర్‌డీవో బీహెచ్ భవానీ శంకర్, ఎన్‌హెచ్ఏఐ పీడీ పార్వతీశం, గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ డీవీ రమణ, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎం.సుహాసిని తదితరులు పాల్గొన్నారు.



## "ప్రపంచ జనాభాదినోత్సవం సందర్భముగా ర్యాలీ నిర్వహించారు"



**అడ్డగూడూర్: జూలై 11 (వార్త ప్రభ)** మండల వైద్యాధికారి డాక్టర్ జి. ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు హాస్పిటల్ సిబ్బంది ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించినారు. అనంతరం డాక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఫ్యామిలీ ప్లానింగ్ పద్ధతుల వేసెక్టమీ, ట్యుబెక్టమీ గురించి అవగాహన కల్పించడం జరిగింది. అధిక జనాభా వల్ల కలుగు నష్టాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పి హెచ్ ఎన్ శారద, సూపర్వైజర్ సరోజ, మేల్ అసిస్టెంట్ రాజీవ్ , ఎమ్ ఎల్ హెచ్ పి లు సుజును, మౌనిక, స్టాఫ్ నర్స్ నాగమణి , ఏఎన్ఎమ్స్ జ్యోతి మేరీ, వెంకటరమణ, జి లలిత కుమారి, మరియరాణి, రమ,విజయ, గీత, ల్యాబ్ టెక్నీషియన్ నరసయ్య, ఫార్మసిస్ట్ పవన్ రాజ్, ఆశా వర్కర్స్, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## " పేదల ఆరోగ్యానికి సీఎంఆర్ఎఫ్ భరోసా".

ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.



**హైదరాబాద్/ఎల్బీనగర్,జులై 11, (వార్తప్రభ):**పేదల ఆరోగ్యానికి సీఎంఆర్ఎఫ్ భరోసా కల్పిస్తుందని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. చంపాపేట డివిజన్ పరిధిలోగల బైరామల్ గూడ కు చెందిన ఇమ్మడి లలిత మోకాళ్ళ నొప్పులతో ప్రైవేట్ హాస్పిటల్లో ట్రీట్మెంట్ తీసుకుంటుంది. వైద్యుల సలహా మేరకు ఎంఎల్ఏ ను సంప్రదించగా వారి సిఫార్సు మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రిలీజైన ఎల్ ఓ సి రూ.ఒక లక్ష చెక్కును గురువారం బాధితురాలి భర్త ఇమ్మడి శ్రీశైలం యాదవ్ బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు చీర శ్రీనివాస్ తో కలిసి ఎమ్మెల్యే అందజేశారు.

## " సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన నూతన రాచకొండ సిపి"



**హైదరాబాద్/ఎల్బీనగర్,జులై 11, (వార్తాప్రభ):**రాచకొండ నూతన పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు గురువారం తెలంగాణ సెక్రటేరియట్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వారి చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు రాచకొండ పోలీస్ కమిషనర్ గా అవకాశం కల్పించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి, సిపి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా సుధీర్ బాబుకుకు సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

## స్థానిక సమస్యలపై ప్రత్యేక దృష్టి

- ఎంపీటీసీ సభ్యులు పోలిశెట్టి తేజ

**ఇబ్రహీంపట్నం జూలై 11(వార్తా ప్రభ ప్రతినిధి):–** మండల పరిధిలోని స్థానిక సమస్యల పట్ల ప్రధాన దృష్టి సారిస్తున్నామని తెలిపారు జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మరియు ఎంపీటీసీ సభ్యులు పోలిశెట్టి తేజ. మండల పరిధిలోని గ్రామాల్లో గురువారం నాడు ఆయన ఈ సందర్భంగా గ్రామంలో ముఖ్య సమస్యలు అయినటువంటి డ్రైనేజీ, పారిశుద్ధ్య, మంచినీటి సమస్యలను ప్రజల ఆయన వివరించారు. సమస్యల పట్ల పూర్తి అధ్యయనం చేసి, ముఖ్యమైన సమస్యలను తక్షణమే పరిశీలించే విధంగా ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. మండలాన్ని అభివృద్ధిలో ఉమ్మడి జిల్లాలో మొదటి స్థానంలో ఉండేలా చేసేందుకు అందరి సహకారం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయన వెంట పాల్గొన్నారు.



## అంకుర ఉమెన్ అండ్ చిల్డ్రన్ హాస్పిటల్ శుభారారంభం

- ప్రారంభోత్సవంలో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ మరియు వడ్డేపల్లి రాజేశ్వరరావు



**కూకట్ పల్లి, జులై 11(వార్తాప్రభ):**కూకట్ పల్లి సుమిత్ర నగర్ మైన్ రోడ్ వద్ద నూతనంగా నిర్మించిన అంకుర ఉమెన్స్ అండ్ చిల్డ్రన్స్ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు తో కలిసి పాల్గొన్న మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్. హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఈటెల రాజేందర్, వడ్డేపల్లి రాజేశ్వరరావు కు హాస్పిటల్స్ సిబ్బంది స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ ఆధునిక వైద్య పరికరాలతో నాణ్యమైన వైద్యాన్ని తక్కువ ఖర్చుతో ప్రజలకు అందే విధంగా హాస్పిటల్ యాజమాన్యం సేవా చేస్తున్నందుకు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి అసెంబ్లీ ఇన్చార్జ్ మాధవరం కాంతారావు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర రావు,మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సురేందర్ రెడ్డి,కెపిహెచ్బి కంటెస్టెడ్ కార్పొరేటర్ ప్రీతం రెడ్డి,డివిజన్ అధ్యక్షులు వినోద్ గౌడ్, రమేష్ అనంత నాగరాజు, నర్సింగ్ మరియు కూకట్ పల్లి బీజేపీ నాయకులు కార్యకర్తలు, పత్రికా విలేకరులు, తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు పట్టణ అభివృద్ధే మా అంతిమ లక్ష్యం

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి



**తొర్రూర్ జూలై 11 (వార్తా ప్రభ)**తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధి తమ అంతిమ లక్ష్యమని పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. గురువారం తొర్రూరు పట్టణంలో మార్కెట్ ముందు ఆయుష్ అమృత్ 2.0 వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు 27 కోట్ల 42 లక్షల వాటర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంఛార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని తాగునీటి సమస్య తీర్చేందుకు 27 కోట్ల రూపాయల నిధులు కేటాయించామని అన్నారు.ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా వాటర్ సౌకర్యం పనులు తొందరగా పూర్తి చేయాలని అన్నారు. పట్టణంలో నీ సి .సీ రోడ్లు, అండ్డరు డ్రైనేజీ నిర్మాణ మరియు పలు అభివృద్ధి పనుల కోసం మొత్తంగా 62 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయనీ వాటిని త్వరలోనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకొస్తామని అన్నారు.మొన్న సీఎం. రేవంత్ రెడ్డినీ మర్యాదపూర్వకంగా కలిసి పాలకుర్తి నియోజకవర్గం వెనుకబడిన ప్రాంతంగా ఉందని అభివృద్ధి పనుల కోసం ప్రత్యేకించి నిధులు కేటాయించాలని కోరడం జరిగిందని దీనికి సీఎం. రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని అన్నారు. త్వరలోనే పాలకుర్తి నియోజకవర్గం లో అభివృద్ధి పనులు రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు తీసుకువచ్చి ప్రారంభిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు,కో అప్షన్ సభ్యులు,మండల ప్రజా ప్రతినిదులు,పార్టీ శ్రేణులు,మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ అండ్ ఫిట్ నెస్ జిమ్ శుభా రారంభం



**శేరిలింగంపల్లి,జూలై 11 (వార్తా ప్రభ):** కొండాపూర్ డివిజన్,అంజయ్య నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన హెల్త్ అండ్ ఫిట్నెస్ జిమ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నిర్వాహకులు మహేష్ మరియు సాగర్ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా పాల్గొని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరి లింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శారీరకంగా,మానసికంగా, ఉండాలంటే ఏదో ఒక సమయంలో ఒక గంట సేపు వాకింగ్,యోగా,జిమ్ లకు వెళ్లినట్లయితే ఆరోగ్యంగా మానసికంగా,శారీరకంగా దృఢంగా ఉంటామని తెలియజేశారు,వ్యాపారాభివృద్ధి చెంది అనేక శాఖలను ఏర్పాటు చేయాలని ఆకాంక్షిస్తూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే గాంధీ నేతృత్వంలో అభివృద్ధి పదంలో శేరిలింగంపల్లి



**శేరిలింగంపల్లి,జూలై 11 (వార్తాప్రభ):**హాఫీజ్ పేట్ డివిజన్ లో మెరుగైన మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా కృషి చేస్తున్నామని డివిజన్ బీఆర్ యస్ పార్టీ అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్ అన్నారు.హాఫీజ్ పేట్ 109 డివిజన్ లోని రామకృష్ణ నగర్హా కాలనీ లో చేపడుతున్న రోడ్ మరమ్మత్తు, విస్తరణ పనులనుహానాయకులు వాలా హరీష్ రావు,కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు గౌతమ్ గౌడ్హా మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరేకపూడి గాంధీహా అధ్వర్యంలో ఎంతో అభివృద్ధి సాధించినదన్నారు.హా అదేవిధంగా ఎమ్మెల్యే గాంధీహా సహకారంతో హాఫీజ్ పేట్ డివిజన్ లో మెరుగైన మౌలిక వసతుల కల్పన లక్ష్యంగాహా కృషి చేస్తామని పేర్కొన్నారు.

## చింతల్‌తండా ఘటనలో నిందితుడికి కఠిన శిక్ష పడేలా చేస్తాం

- బాధిత కుటుంబానికి అండగా ఉంటాం
- ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినంగా వ్యవహరిస్తాం – మంత్రి సీతక్క



**హైదరాబాద్ :జులై 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం చింతల్‌తండాలో జరిగిన జంట హత్యలపై పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క తీవ్ర విచారం వ్యక్తం చేసారు. ప్రేమ పేరుతో ఉన్మాదిలా మారి, యువతి తల్లిదండ్రులను అతి కిరాతకంగా చంపడం దారుణమన్నారు. ఇప్పటికే నిందితుడిని అరెస్టు చేసినట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. నిందితుడికి కఠిన శిక్ష పడేలా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. దాడిలో గాయపడిన యువతికి, ఆమె సోదరుడికి మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపిన సీతక్క, బాధిత కుటుంబానికి రక్షణ కల్పిస్తామన్నారు. ఇలాంటి దుర్మార్గాలపై తమ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖల మధ్య సమన్వయం పెంచే చర్యలు చేపడతామన్నారు సీతక్క.

## గచ్చిబౌలి డివిజన్ ను ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దుతా

జి. హెచ్.ఎం.సి. అధికారులతో, కాలనీ వాసులతో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పాదయాత్ర



**శేరిలింగంపల్లి,జూలై 11 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధి లోని నల్లగండ్ల హుడా కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీ లో ఉన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలు గురించి జీహెచ్ఎంసీ అధికారులు మరియు కాలనీ వాసులతో కలిసి శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా తమ కాలనీ లో భూగర్భడ్రైనేజీ పైప్ లైన్,సీసీ రోడ్డు,ఇంటర్నల్ కనెక్టింగ్ రోడ్స్,మంచి నీళ్లు మరియు విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అనంతరం తమ కాలనీలో ఉన్న పార్క్ స్థలంలో ఓపెన్ జిమ్,చిల్డ్రన్స్ పార్క్, క్రీడా ప్రాంగణం,కమ్యూనిటీ హాల్ మరమ్మత్తులు,ఏర్పాటుకు కృషి చేయాలని కోరుతూ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి గ,గచ్చిబౌలి డివిజన్ కార్పొరోటర్ గంగాధర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు.దీంతో అక్కడే ఉన్న అధికారులకు ఆయా సమస్యల పరిష్కారం కోసం కావాల్సిన ప్రణాళికలు రూపొందించాలని జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ఆదేశించారు.ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పర్చే దిశగా పని చేస్తున్నామన్నారు. పక్కా ప్రణాళికతో భవిష్యత్తులో జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు.సమస్యలను ఒక్కొకటిగా అధిగమిస్తూ శాశ్వత పరిష్కారం చూపుతున్నామని అన్నారు. అభివృద్ధి పనులకు నిధుల కొరత లేకుండా ఆదర్శవంతమైన గచ్చిబౌలి డివిజన్ ను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతీ బస్తీ, కాలనీల్లో కోట్ల నిధులు వెచ్చించి మంచినీరు, రోడ్లు, కరెంటు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు.ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకోని రావాలని ప్రజలను కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ రజినీకాంత్ రెడ్డి,డి ఈ.విశాలాక్షి,రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్,నల్లగండ్ల హుడా కాలనీ అధ్యక్షులు జలేందర్ రెడ్డి,ఉపాధ్యక్షులు రంజిత్ పూరి,కోశాధికారి దొర బాబు,ప్రధాన సలహాదారుడు భారత్,కార్యదర్శి సుందర్ లాల్,సంయుక్త కార్యదర్శి కృష్ణ మూర్తి,నల్లగండ్ల హుడా కాలనీ వాసులు, కాశీనాథ్,సురేష్,ఆకాశ్ పూరీ, విశ్వనాథ్,సుందర్ లాల్,దివాకర్,రవి చాగంటి, రాజా రెడ్డి,రవి నేత,హార్ష, భార్గవ్,దొరబాబు,అర్జున్ రావు,మూర్తి,విశ్వనాథం,హార్ష,జోన్స్,భార్గవ్ సీనియర్ నాయకులు నర్సింగ్ నాయక్,రమేష్, రంగస్వామి,మురళీ,నర్సింగ్ రావు,స్థానిక నేతలు,పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## సారెగూడెంలో ఓ వ్యక్తి అనుమానాస్పద మృతి

హత్య ? లేక ఆత్మహత్య ? అనే కోనంలో దర్యాప్తు చేస్తున్న పోలీసులు



**దుండిగల్ జూలై 11 (వార్తాప్రభ) :** దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధి సారెగూడెం కు చెందిన వ్యక్తి అనుమాదాస్పదంగా మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే దుండిగల్ తాండా – 1 లో నివసించే బానోతు మోహన్ నాయక్ అనిత ఇరువురు భార్యాభర్తలు వీరికి ముగ్గురు సంతానం బానోతు పవన్ కళ్యాణ్(24) సిద్దు నాయక్ కుమార్తె స్వాతి తండ్రి నాలుగు సంవత్సరాల క్రితం చనిపోవడంతో నాలుగు నెలల క్రితం డి. పోచంపల్లి సారెగూడెంలో అద్దెకు ఉంటున్నారు. అయితే వీరికి తాండాలో సర్వేనెంబర్ 148, 150 లో 14 గుంటలు అలాగే సర్వే నంబర్ 158 లో 17 గుంటల స్థలం విషయంలో గొడవలు జరుగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఇదే విషయంలో గత రాత్రి నలుగురు వ్యక్తులు స్థానికంగా ఉండే కళ్ళు కాంపౌండ్ వద్ద పవన్ కళ్యాణ్ తో గొడవ పడినట్లు సమాచారం. మరుసటి రోజు గురువారం పవన్ కళ్యాణ్ సాయగూడెం లో ఉన్న అద్దె ఇంట్లో విగత జీవిగా పడి ఉన్నాడు. డబ్బుల విషయంలో తమ్ముడు సిద్దు కి మృతుడు పవన్ కళ్యాణ్ కు మధ్య గొడవ జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. పవన్ కళ్యాణ్ తలకు బలమైన గాయం కావడంతోనే మృతి చెందాడా అన్న అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. పోలీసులు వచ్చేలోపే పవన్ కళ్యాణ్ మెడకు ఉరితాడు కట్టై ఉండడంతో తాను ఆత్మహత్య చేసుకున్నాడా లేక హత్యగావించాడా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఎల్బీనగర్ జిహెచ్ఎంసి నూతన జెడ్ సి కి శుభాకాంక్షలు తెలిపిన వి.బి.రుషి.




**హైదరాబాద్/ఎల్బీనగర్,జులై 11, (వార్తప్రభ):**జిహెచ్ఎంసి ఎల్బీనగర్ నూతన జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ను వారి కార్యాలయంలో తెలంగాణ ప్రైవేట్ లెక్చరర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వి.బి.రుషి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగాఎల్బీనగర్ సీనియర్ రిపోర్టర్ దార్ల శ్రీనివాస్ తో కలిసి విబిరుషి, జోనల్ కమిషనర్ కు పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఎల్బీనగర్ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ,సమస్యలను పరిష్కరించాలని జోనల్ కమిషనర్ ని కోరారు.

## పెళ్లి సందడిలో ఎమ్మెల్యే వై, బాలనాగిరెడ్డి..



**నందవరం,జూలై 11 (వార్తాప్రభ) :** కర్నూలు జిల్లా, నందవరం మండలం, కొత్తకైరవాడి గ్రామానికి ఏ ఐ ఎస్ ఎఫ్ సహాయ కార్యదర్శి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఏం.ఎల్. ఏ . కు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు జి. భీమారెడ్డి, మంత్రాలయం సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య ఉన్నారు. వీరికి గ్రామ ఉప సర్పంచ్ చాంధ్ భాష, వెంకటేష్, వీరేష్ గౌడ్, ఆనంద్ రాజు, నర్సన్న, జానయ్య ఆధ్వర్యంలో డప్పు దరవుల మధ్య, బాణ సంచా పేలుస్తూ ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం శాలువ కప్పి, పూలమాలలు వేసి సన్మానించారు.

## హెల్మెట్ లు ధరించడం పై వాహనదారులకు అవగాహన



**విజయవాడ,జూలై 11 (వార్తాప్రభ) :** విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రామకృష్ణ ఆదేశాల మేర కు విజయవాడ ట్రాఫిక్ డిసిపి, ఏ డి సి పి పర్యవేక్ష ణలో ట్రాఫిక్ ఆధ్వర్యంలో లో శారద కాలేజీ డిగ్రీ కళాశాల విద్యార్థులకు 3 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మహ్మద్ ఆలీ హెల్మెట్లు ధరించడం పై అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది.

## స్కూల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం పనుల పరిశీలన



**కృత్తివెన్ను,జూలై 11 (వార్తాప్రభ) :** స్కూల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం లో భాగంగా పలు పాఠశాలలో జరిగిన పనుల పరిశీలన నిమిత్తం సమగ్ర శిక్ష సెక్టోరియల్ ఆఫీసర్లు మండలంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు పల్లిపాలెం, పోడు,నీలిపూడి భవిత సెంటర్ మరియు మండల ప్రాథమిక పాఠశాలలను పరిశీలించి తగిన సూచనలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ ఆఫీసర్లు ఎం ఐ ఎస్ సుభాని, ఏ ఎస్ ఓ అయిన బి నగేష్, ఐ ఈ డి కోఆర్డినేటర్ కే రాంబాబు, ఎంఈఓ 2 ప్రసాదరావు, హెచ్ఎం ఏసు పాదం మరియు సీనియర్ ఉపాధ్యాయులు కొప్పినీడి సూర్య ప్రకాష్ పాల్గొన్నారు.

## మొక్కులు తీర్చుకోవడానికి తిరుమల తిరుపతి దేవస్థానమునకు కాలినడకన బయలుదేరిన సూరపునేని రంగారావు



**హనుమాన్ జంక్షన్,జూలై 11 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం కాకులపాడు గ్రామానికి చెందిన సూరపునేని రంగారావు ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఎన్నికైతే కాలినడకన తిరుమల తిరుపతి దేవస్థానానికి వస్తానని మొక్కుకున్నారు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా సూరపునేని రంగారావు తన మొక్కులు చెల్లించుకోవటానికి ఈరోజు ఉదయం హనుమాన్ జంక్షన్ లోని అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి 101 కొబ్బరికాయలు కొట్టి కాలినడకన తిరుమల తిరుపతి బయలుదేరాడు ఈ కార్యక్రమంలో బాపులపాడు మండల తెలుగుదేశం అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## మహిళకు వీల్ చైర్ అందజేత



**కాకినాడ,జూలై 11 (వార్తాప్రభ) :** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్,లయన్ సభ్యుడు లయన్ పూలపర్తి సీతారామ మూర్తి, ఇతరుల సహకారంతో సమకూర్చిన వీల్ చైర్ డా.బాదం బాలకృష్ణ చేతుల మీదుగా మహిళకు వీల్ చైర్ అందజేసారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మోహన్ కుమార్, సెక్రటరీ పివిఎస్ఎన్ కుమార్, ట్రెజరర్ నేరెళ్ళ మురళీకృష్ణ,జోనల్ చైర్మన్ డి.రామసుబ్రహ్మణ్యం, రీజియన్ ఛైర్పర్సన్ పద్మ తులసి,జివిఎస్.గాంధీ, పులపర్తి సుబ్బలక్ష్మి, జ్యోతి, ఉమాదేవి, నమశ్శివాయ్య, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పనిచేయని సర్వర్లు .....ఇబ్బందులు పడ్డ కక్షిదారులు..



**కంకిపాడు,జూలై 11 (వార్తాప్రభ) :** అసలే కొత్త ప్రభుత్వం.. ఆపై క్రయా విక్రయదారులు ముందుకు రాకపోవడం.. భారీగా తగ్గిన ప్రభుత్వ ఆదాయం దీనికి తోడు పనిచేయని సర్వర్లు ఇదీ ప్రస్తుతం సబ్ రిజిస్ట్రారు కార్యాలయాల్లో జరుగుతున్నతీరు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు గడిచింది. గతప్రభుత్వం తీరుతెన్నులను మార్చే క్రమంలో సబ్ రిజిస్ట్రారు కార్యాలయాల సర్వర్లు పూర్తిగా మొరాయిస్తున్నాయి. గురువారం స్థానిక కంకిపాడు సబ్ రిజిస్ట్రారు కార్యాలయంలో సర్వర్లు పనిచేయకపోవడంతో దూర ప్రాంతాల నుంచి వచ్చిన కక్షిదారులు, వృద్దులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా సర్వర్లు నిలిపివేయడంతో పలువురు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో కక్షిదారులు సాయంత్రం వరకు వేచి చూడగా ఆరు గంటల సమయంలో సర్వర్లు పనిచేయడంతో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ రాత్రి తొమ్మిది గంటల వరకు కొనసాగింది. దీంతో సాయంత్రం వరకు వేచివున్న కక్షిదారులకు కొంత ఊరట లభించింది. ఏది ఏమైనా ప్రభుత్వం సర్వర్లు సకాలంలో పనిచేసేవిధంగా చూడాలని, పలువురు కక్షిదారులు, దస్తావేజు లేఖరులు, ప్రజలు ప్రభుత్వాన్ని కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేద్దాం-ఎంపీపీ ఇస్లావత్ ప్రసన్న రాణి

- మండల పరిషత్ సర్వసభ్య సమావే శానికి పలువురు అధికారులు గైర్హాజరు
- శానిటేషన్ పై కేర్ ఉంటే ఖర్చు తగ్గించు కోవచ్చు- ఎంపీడీవో శ్రీనివాస్






**మైలవరం,జూలై 11 (వార్తాప్రభ) :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం సమిష్టిగా కృషి చేద్దామని ఎంపీపీ ఇస్లావత్ ప్రసన్న రాణి అన్నారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని సభా మందిరంలో గురువారం ఎంపీడీవో పి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎంపీపీ ఇస్లామత్ ప్రసన్న రాణి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సర్వసభ్య సమావేశానికి తప్పనిసరిగా అధికారులు ప్రజాప్రతినిధులు హాజరుకావాలని అలాగే సమయపాలన పాటించాలని కోరారు.ప్రజల నుంచి ఏ సమస్య వచ్చినా అధికారులు వెంటనే స్పందిం చాలన్నారు.అనంతరం శాఖల వారీగా అధికారులతో రివ్యూ నిర్వహించారు. చంద్రాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మాట్లాడుతూ పొందుగుల గ్రామంలో జ్వరాలు ఎక్కువగా ఉన్నాయని, వాటర్ ప్రాబ్లం కూడా ఉంద న్నారు.పోరాట నగర్ లోని జ్వరాలు ఉన్నట్లు సర్వేలో తేలిందన్నారు. ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈఈ నవీన్ కుమార్ మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీలో వాటర్ టెస్ట్ కిట్లు ఉన్నాయని తెలిపారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్ ల ద్వారా గ్రామా లలో డ్రైనేజీల స్థితిగతులు ఎలా ఉన్నాయో వారి ద్వారా ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నామని తెలిపారు.మంచి నీటి ట్యాంకులకు ఇన్ లైన్ క్లోరినేషన్ చేస్తున్నట్లు తెలిపారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా గ్రామానికి 50 చొప్పున 700 మట్టి నమూనాలు సేకరించామని ఆ మట్టి నమూనాలను ల్యాబ్ కు పంపించాల్సి ఉందన్నారు. ఇరిగేషన్ ఏఈ శ్రావణి మాట్లాడుతూ చెరువు కట్టల ఆధునీకరణ కు ఎస్టిమేట్ లు పంపించామని తెలిపారు. ఉపాధి హామీ పథకం( ఎన్ఆర్ఈజీఎస్) ఏపిఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు 3,75,000 పని దినాలకు గాను రూ.9,90,000 లు కూలీలకు చెల్లించినట్లు తెలిపారు. గోకులం షెడ్లు మాదిరిగా ఈ ఏడాది గేదెలు, గొర్రెలు,కోళ్లు పెంపకం కోసం 3 రకాల షెడ్లు నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అయితే లబ్ధిదారుడు యూనిట్ కి 10 శాతం నగదు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. అలాగే 20 రకాల పండ్ల తోటల పెంపకానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు.5 ఎకరాల లోపు సన్నా చిన్నకారు రైతులకు మూడేళ్ల పాటు పంట సాగు చేసుకునేందుకు మెయింటినెన్స?ర్చులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పంచాయతీరాజ్ ఏఈ రమణమ్మ మాట్లాడుతూ మండలంలో 88 వర్కులు మంజూరు అయ్యాయని, వీటిలో 28 పూర్తి అయినట్లు తెలిపారు. కొన్ని పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావట్లేదని అన్నారు. ఆర్ అండ్ బి ఏఈ హేమంత్ మాట్లాడుతూ గతంలో పెట్టిన వర్కులకు సంబంధించి కాంట్రాక్టర్లు పనులు మొదలు పెట్టాల్సి ఉందన్నారు.మండల విద్యాశాఖ అధికారి బాలు,ఐసిడిఎస్ సిడిపిఓ పుష్పలత, ఎన్ఎస్పి ఏఈ హిమబిందు, ఆర్ టి సి ప్రతినిధులు, ఉద్యాన శాఖ అధికారి అహ్మద్ వివిధ శాఖ అధికారు లు ఆయా శాఖల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు.

**శానిటేషన్ పై కేర్ తీసుకుంటే ఖర్చును తగ్గించుకోవచ్చు -ఎంపీడీవో ..** ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ శానిటేషన్ పై ముందస్తుగా కేర్ తీసుకు న్నట్లయితే ఖర్చు తగ్గించుకునే అవకాశం ఉందని ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు.ఏఎన్ఎం, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు కోఆర్డినేషన్ చేసుకొని పారిశుద్ధ్యం మంచినీటి సరఫరా పై దృష్టి పెట్టాలని సమదిత అధికారులకు సూచించారు. ముఖ్యంగా సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఎవరూ గైర్హాజరు కావడానికి వీలు లేదన్నారు.

**మైలవరంలో అక్రమ లే అవుట్ లపై చర్యలు తీసుకోండి-రహీమ్..** మైలవరం పట్టణంతోపాటు వెల్వడం, పొందుగల గ్రామాలలో వేసిన అక్రమ లేఅవుట్ లపై చర్యలు తీసుకోవాలని వైస్ ఎంపీపీ రహీం ఎంపీడీవో కు ఫిర్యాదు చేశారు.

**మైలవరంలో శానిటేషన్ ఘోరంగా ఉంది: కోట వెంకటరెడ్డి, ఎంపీటీసీ..** మైలవరం పట్టణంలో శానిటేషన్ ఘోరంగా ఉందని ఐదవ సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు కోట వెంకటరెడ్డి అన్నారు.పారిశుధ్యం పై దృష్టి సారించా ల్సిన అవసరం ఉందన్నారు.ముఖ్యంగా కచ్చా డ్రైనేజీలను పక్కా డ్రైనేజీలుగా మార్చాలని కోరారు. ఈ సమావేశంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సబ్సిడీపై బియ్యం, కందిపప్పు విక్రయ కేంద్రం ప్రారంభం..





**చల్లపల్లి: అవనిగడ్డ,జూలై 11 (వార్తాప్రభ) :** ఎన్డీఏ కూటమి ప్రభుత్వ సారధ్యంలో పౌర సరఫరాల శాఖలో రాష్ట్ర మంత్రి నాదెళ్ల మనోహర్ సమగ్ర ప్రక్షాళన చేపట్టారని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర వినియోగదారుల వ్యవహారములు, ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెళ్ల మనోహర్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన సబ్సిడీపై బియ్యం, కందిపప్పు విక్రయ కేంద్రాల ప్రారంభ కార్యక్రమాన్ని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ గురువారం చల్లపల్లి రైతుబజారులో ప్రారంభించారు. ఈ సందర్భంగా బుద్ధప్రసాద్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సన్న బియ్యం ఇస్తామన్న మంత్రులు ఏ విధంగా మాట్లాడారో రాష్ట్ర ప్రజలు గమనించారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో వేల టన్నుల రేషన్ బియ్యం కాకినాడ పోర్ట్ ద్వారా విదేశాలకు తరలిపోవటాన్ని కూటమి ప్రభుత్వం అడ్డుకుందన్నారు. రేషన్ డోర్ డెలివరీ పేరుతో ఏర్పాటు చేసిన వాహనాల ద్వారానే అనేక చోట్ల రేషన్ బియ్యం అక్రమ మార్గంలో తరలించిన ఉదంతాలు అనేకం వెలుగు చూసాయన్నారు. తూకంలో మోసాలతో రేషన్ బియ్యం, సరుకులు దోపిడీ విపరీతంగా జరిగిందన్నారు. ఇలాంటి వ్యవహారాలన్నీ అరికట్టి ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసి క్రమబద్ధీకరించటంతో పాటు నిత్యావసర సరుకుల ధరలు నియంత్రించేందుకు నాదెళ్ల మనోహర్ కృషి చేస్తున్నారన్నారు. అవనిగడ్డ నియోజకవర్గంలో ఎలాంటి అక్రమ రవాణా ప్రోత్సహించేది లేదన్నారు. ఈ ప్రభుత్వం అక్రమాలను సహించదని అధికారులు గుర్తించాలన్నారు. అవనిగడ్డ నియోజకవర్గంలో ఎట్టి పరిస్థితిల్లోను పరిపాలన పారదర్శకంగా ఉండి తీరాలని స్పష్టం చేశారు. చట్టబద్ధమైన పరిపాలన జరగాలని సూచించారు. అవనిగడ్డ నియోజకవర్గం నుంచి ఎలాంటి అక్రమ రవాణా జరుగుతున్నా అధికారులు అరికట్టాలని స్పష్టం చేశారు. రైతు బజారుల్లో ఏర్పాటు చేసిన సబ్సిడీ బియ్యం, కందిపప్పు విక్రయకేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీటీ కుమార్, ఇంచార్జి ఆర్ఐ కృష్ణమోహన్, ఎస్టేట్ అధికారి లంకె బలి చక్రవర్తి, పీడీఎస్ డీటీ నరసింహారావు, పంచాయతీ ఈఓ మాధవేంద్రరావు, శానిటరీ ఇన్స్ పెక్టర్ కే.సుధాకర్ లతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రైతు బజారులో కలియదిరిగిన బుద్ధప్రసాద్ స్టాల్స్ నిర్వాహకులతో కొద్దిసేపు ముచ్చటించారు.ముందుగా ఎమ్మెల్యే బుద్ధప్రసాదుకు కోలాటం గురువు వేముల అంకంబొట్లు శిష్యబృందమైన శాకాంబరీ దేవి కోలాట బృందం మహిళలు కోలాట ప్రదర్శనతో స్వాగతం పలికారు.

## ముస్లీం సోదరుల పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరము



**గుడివాడ,జూలై 11 (వార్తాప్రభ) :** పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ హాస్పటల్ (చిన్న అవుటపల్లి) వారి ఆధ్వర్యంలో పేద ప్రజలు నివసించే 11 వార్డు కౌవులూరి కళ్యాణమండపం నందు మెగా మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ మెగా మెడికల్ క్యాంపు ద్వారా పలు రకాల ఆరోగ్య సమస్యలతో పాటు దంత సమస్యలు ఉన్నవారికి ఉచిత వైద్యం అందించడం జరుగుతుందని ఇటువంటి సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న హాస్పటల్ కు ఈ ప్రాంత ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు 11వ టీడీపీ ఇంచార్జి సయ్యద్ జబిన్ తెలిపారు. చిన్న అవుటుపల్లి వరకు వెళ్లి వైద్యం తీసుకోలేని వృద్ధులు పేద ప్రజలు ఇక్కడికి వచ్చి వైద్యం తీసుకొని వీరి సూచనల మేరకు హాస్పిటల్ కి వెళ్తే తగు వైద్యం తక్కువ ఖరీదు లోనే చేయించుకునే వెసులుబాటు కూడా ఉంటుందని, ఈ అవకాశాన్ని ఈ ప్రాంత ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ సీనియర్ నాయకులు షేక్ ఇబ్రహీం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరీముల్లా జాబి, బాజని, డాక్టరు భార్గవి, ఆఫ్రీన్ బి.డి.ఎస్., ఎన్.ఆర్.ఐ. స్టూడెంట్ వరుణ్, దివ్య, డాక్టరు తేజస్విని, అస్మా, నూర్జహాన్, సయ్యద్ మోబీన్, రబ్బానీ, షరీఫ్, నూరు, అబ్దుల్ సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ లేబర్ టెండర్ పై నాటకీయ రణరంగం

- టెండర్ దాఖలు చేసింది ఇద్దరే......!
- బినామీ పేరు తో లేబర్ టెండర్ ను దక్కించుకున్న కార్మికులు
- మైలవరం గ్రామ పంచాయితీ వర్కర్స్ బినామీ కాంట్రాక్టర్ గా బిట్ర
- జూన్ 28న కాంట్రాక్ట్ లేబర్ టెండర్ ను దక్కించుకున్న ప్రతిపాటి రాజేష్
- రాజేష్ కాంట్రాక్ట్ రద్దు చేసుకోవడానికి కారణం ఏమిటి...?






**మైలవరం,జూలై 11 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా, మైలవరం గ్రామ పంచాయితీ లో కాంట్రాక్ట్ లేబర్ టెండర్ ప్రక్రియలో గురువారం నాటకీయ పరిణామం చోటు చేసుకుంది. గ్రామపంచాయతీలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు కొంతమంది రాజకీయ కుట్రలో భాగంగా బినామీ కాంట్రాక్టర్ పేరుతో లేబర్ టెండర్ ను దక్కించుకున్నారు. అయితే గత నెల అనగా 2024 జూన్ 28న రూ.360 లకు కోడ్ చేసి కాంట్రాక్ట్ లేబర్ టెండర్ ను దక్కించుకున్న ప్రత్తిపాటి రాజేష్ అనూహ్యంగా తన కాంట్రాక్టు ను రద్దు చేసుకున్నాడని గ్రామపంచాయతీ ఈవో రఫీ తెలిపారు.కొత్తగా కాంట్రాక్ట్ లేబర్ టెండర్ పిలిచినట్లు తెలిపారు.కాంట్రాక్ట్ దక్కించుకున్న రాజేష్ తిరిగి కాంట్రాక్టు రద్దు చేసుకోవడంపై గల కారణాలు ఏమిటి? కాంట్రాక్ట్ లేబర్ టెండర్ ప్రక్రియలో భాగంగా గురు వారం ఇద్దరు టెండర్లు దాఖలు చేశారని వీరిలో ఒకరు బిట్ర మాధవరావు, రెండో వ్యక్తి జి.చంద్ర రావు అని ఈవో తెలిపారు.వీరిలో అత్యధికంగా రూ.380 లకు కోడ్ చేసిన బిట్ర మాధవరావు కాంట్రాక్ట్ దక్కించుకు న్నాడని ఈవో రఫీ తెలిపారు.టెండర్ వేసే క్రమంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో కొన్ని నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. గ్రామపంచాయతీ వర్కర్స్ తరుపున వారికి బినామీ గా బిట్ర మాధవరావు టెండర్ వేశారు.మాలో ఎవరైనా టెండర్ వేస్తే ప్రభుత్వ పథకాలకు దూరమవుతా మని, మా వర్కర్స్ సమిష్టి నిర్ణయం మేరకే మా తరుపున బిట్ర మాధవరావు ద్వారా టెండర్ వేయించడం జరిగిందని కార్మికులు తెలిపారు. మాధవరావు టెండర్ దక్కించుకున్నట్లుగా గ్రామ పంచాయతీలో తీర్మానం చేసి పై అధికారులకు పంపించనున్నట్లు ఈవో తెలియజేశారు.

## సీఎం, చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి, మంత్రి పార్థసారథి చిత్రపటాలకు పాలాభిషేకం

- ఉచిత ఇసుక పాలసీ వల్ల రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది భవన నిర్మాణ కార్మికులు ఉపాధి పొందుతారు




**నూజివీడు,జూలై 11 (వార్తాప్రభ) :** నూజివీడు శ్రీనివాస సెంటర్ వద్ద గురువారం ఉదయం సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చిత్రపటాలకు భవన నిర్మాణ కార్మికులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్, పార్థసారథి, కూటమి ప్రభుత్వానికి భవన నిర్మాణ కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు. నూజివీడు నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు నూతక్కి వేణుగోపాలరావు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీని అమల్లోకి తీసుకురావడం వల్ల రాష్ట్రంలోని సుమారు 48 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు ఉపాధి పొందుతారన్నారు. అదేవిధంగా పేదలకు తక్కువ ఖర్చుతో గృహాలు నిర్మించుకోవడానికి అవకాశం లభించిందన్నారు. గత ప్రభుత్వంలో ఇసుక విధానం వల్ల భవన నిర్మాణ కార్మికులతో పాటు అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులకు గురయ్యారన్నారు. మైనింగ్ ద్వారా కోట్లాది రూపాయలు ప్రజాధనాన్ని గత ప్రభుత్వం దోచుకుందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సామాజిక పెన్షన్ ను 4 వేల రూపాయలు, పెండింగ్ లో ఉన్న మూడు నెలలు వెయ్యి రూపాయలు పెన్షన్ మొత్తం 7వేల రూపాయలు కూడా అందించడంతో పెన్షన్ అందుకున్న వాళ్లు ఆనందం వ్యక్తం చేశారన్నారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడానికి పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేయడంతో పాటు నూజివీడుకు దగ్గరలో ఉన్న మల్లవల్లి ఇండస్ట్రీకి పూర్వ వైభవం తీసుకువచ్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని చర్యలు తీసుకుంటారన్నారు. నూజివీడును అభివృద్ధి చేయడానికి అనుభవజ్ఞుడైన మంత్రి పార్థసారథి ఇప్పటికే అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. పట్టణంలో డ్రైనేజీల్లో ఉన్న పూడికను తొలగిస్తున్నారని, త్వరలో ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు నూజివీడు వచ్చినప్పుడు హామీ ఇచ్చినట్లుగా భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. భవన నిర్మాణ కార్మికులు సంఘం నాయకులు తోట వెంకటరావు మాట్లాడుతూ ఉచిత ఇసుక పాలసీ వల్ల కార్మికులకు ఉపాధి లభిస్తుందని, దానికి అనుబంధంగా ఉన్న లక్షలాది కుటుంబాలు లబ్ధి పొందుతాయన్నారు. గత వైసిపి ప్రభుత్వ విధానాల వల్ల ఐదేళ్లలో భవన నిర్మాణం అనుబంధ కార్మికులందరూ ఉపాధి లేకుండా రోడ్డున పడ్డారన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో లక్షలాదిమంది పేదలు ఇల్లు నిర్మించుకోవడానికి అవకాశం లభిస్తుందన్నారు. భవన నిర్మాణం అనుబంధ కార్మికులు, వారి కుటుంబాలు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి లకు రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గంలోని భవన నిర్మాణ కార్మికులు, అనుబంధ సంఘాల కార్మికులు పాల్గొన్నారు.

# ఓవైపు కేసులు, మరోవైపు తిరుగుబాట్లు..!

# పీకల్లోతు కష్టాల్లో కొడాలి నాని



**గుడివాడ,జూలై 11 (వార్తాప్రభ) :** ప్రస్తుతానికి రెండు కేసుల్లో ముందస్తు బెయిల్ పొందిన కొడాలికి కొంత ఉపశమనం లభించినా, ముందుందు ప్రభుత్వం తీసుకోబోయే చర్యలే టెన్షన్ పెడుతున్నాయంటున్నారు..! మాట.. మనిషి సంస్కారాన్ని తెలియజేస్తుంది. అందుకే వాక్కు వ్యక్తిత్వానికి వాచక రూపం అంటారు. కొంతమంది ఆలోచించి మాట్లాడితే, కొంతమంది మాట్లాడిన తరవాత ఆలోచిస్తారు. నోరు జారిన తర్వాత.. దాన్ని సరి చేసుకునేందుకు నానా పాట్లు పడతారు. కాలు జారితే తీసుకోవచ్చు. నోరు జారితే తీసుకోలేం అంటారు. ఇందుకే.. ఏదైనా మాట్లాడేటప్పుడు... ఎవరితో, ఎవరి గురించి, ఏది, ఎందుకు, ఎలా, ఏ పరిస్థితిలో మాట్లాడుతున్నాం.., అసలు మాట్లాడాల్సిన అవసరం ఉందా..? అనేది ఆలోచించుకోవాలి? లేదంటే మన మాటే మనల్ని చిక్కుల్లో పడేస్తుంది. చెప్పదలుచుకున్న విషయాన్ని కఠినంగా కాకుండా మృదువుగా చెబితే ఇన్ని ఇబ్బందులు ఉండవు కదా... ఇదంతా ఎందుకు చెబుతున్నామంటే.. ఏపీలో మాజీలైన కొందరు నేతలు తమ నోటి దురుసుతో పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోతున్నారు.... నోటి దురుసుకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన ఓ మాజీ నేత పడుతున్న ఇబ్బందులేంటో ఏంటో తెలుసుకుందాం..

**కొందరు వైసీపీ నేతల పరిస్థితి అగమ్యగోచరం..** ఏపీలో అధికారం చేతులు మారాక... కొందరు వైసీపీ నేతల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఐదేళ్ల అధికారంలో ఉండగా, చక్రం తిప్పిన నేతలు... నోటికి పని చెప్పిన నాయకులు.... ఇప్పుడు గుట్టుగా కాలం వెళ్లదీస్తున్నారు. తమ ఆచూకీ కూడా తెలియకుండా పూర్తిగా సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. అలాంటి వారిలో ఎక్కువగా వినిపిస్తున్న పేరు కొడాలి నాని. పౌరసరఫరాల శాఖ మాజీ మంత్రి కొడాలి నాని గత ఐదేళ్లలో ఎలాంటి సౌండ్ చేసే వారో అందరికీ తెలిసే ఉంటుంది. ఏది మంచో... ఏదో చెడో కూడా ఆలోచించకుండా ప్రత్యర్థులపై మాటలతో విరుచుకుపడి టీడీపీకి టార్గెట్ అయ్యారు కొడాలి నాని.

**ముందు నుయ్యి.. వెనక గొయ్యిలా కొడాలి నాని పరిస్థితి..** అసెంబ్లీ, కేబినెట్ భేటీ, పబ్లిక్ మీటింగ్ ఇలా ఏదైనా సరే... వెనకా ముందు ఆలోచించకుండా... సీఎం చంద్రబాబుపై ఏకవచనంతో విరుచుకుపడిన కొడాలి నాని... ఇప్పుడు కేసులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఒకవైపు సీఎం చంద్రబాబు, మరోవైపు డిప్యూటీ సీఎం పవన్ ఉమ్మడిగా టార్గెట్ చేయడంతో కొడాలి పరిస్థితి ముందు నుయ్యి.. వెనక గొయ్యిలా తయారైంది. దాదాపు 20 ఏళ్లుగా గుడివాడలో నిర్మించుకున్న సామ్రాజ్యం... ఒక్క గాలివానకు కూలిపోయినట్లు... గత ఎన్నికల్లో కూటమి సునామీతో కొడాలి కోట గల్లంతైంది. దీంతో కష్టాలన్నీ కూడబలుక్కుని కొడాలిని చుట్టుముడుతున్నాయి.

**ఓవైపు కేసులు, మరోవైపు తిరుగుబాట్లు..** తొలుత వలంటీర్లు, ఆ తర్వాత బెవరేజెస్ గోడౌన్ గొడవలో ఓ లీజుదారు మాజీ మంత్రి కొడాలిపై కేసులు పెట్టారు. ఈ కేసుల్లో ముందస్తు బెయిల్ తెచ్చుకున్న కొడాలిని.. ఇంకోవైపు నుంచి బియ్యం స్కాం కమ్మేస్తోందంటున్నారు. కాకినాడలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలతో బియ్యం స్కాంపై తనిఖీలు చేస్తున్న అధికారులు ఉచ్చు బిగిస్తుంటే... ఆ ఉచ్చులో కొడాలి కూడా ఉక్కిరిబిక్కిరి అవుతున్నట్లు పొలిటికల్ సర్కిల్స్‌లో టాక్ వినిపిస్తోంది. ఇలా కేసులతో కుమ్మేయాలని ప్రభుత్వం చూస్తుంటే... స్థానిక ప్రజలు కూడా తిరుగుబాటు చేస్తుండటం... మాజీ మంత్రికి షాకిస్తోందంటున్నారు.

**కొడాలి నాని ఎక్కడున్నారో కూడా తెలీదు..** ఇరవయ్యేళ్లుగా గుడివాడను అడ్డాగా చేసుకున్న కొడాలి... ఈ ఎన్నికల్లో దాదాపు 50 వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఇక వైసీపీ ప్రభుత్వం కూడా ఓడిపోవడంతో ఒంటరి అయ్యారు మాజీ మంత్రి కొడాలి నాని. ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే... ప్రతీకారంతో రగిలిపోయిన టీడీపీ కేడర్... మాజీ మంత్రి ఇంటిపై దాడికి వెళ్లినా ఎలాంటి చప్పుడు చేయలేదు కొడాలి నాని. అంతేకాదు తన సహజ సిద్ధతలకి భిన్నంగా నడవడం మొదలుపెట్టారు. ఎన్నికల ఫలితాలు విడుదలై నెలరోజులు అవుతున్నా... ఒకటి రెండు సార్లు మాత్రమే బయటకి వచ్చిన కొడాలి నాని... ఆ తర్వాత ఎక్కడున్నారో కూడా తెలియడం లేదు. పార్టీ కార్యకర్తలకు కూడా అందుబాటులో ఉండటం లేదని అంటున్నారు. ఇదే సమయంలో కొడాలి అనుచరులు ఆక్రమణల్లో ఉన్న భూములు, సినిమా థియేటర్లను స్థానికులు తిరిగి ఆక్రమించుకోవడం గుడివాడ రాజకీయంలో కీలక పరిణామంగా మారింది.

**డేంజర్ జోన్ లో కొడాలి నాని..** మొత్తానికి నలువైపుల నుంచి మాజీ మంత్రి కొడాలిని ఇరుకున పెట్టడమే టార్గెట్‌గా ప్రభుత్వం పావులు కదుపుతోంది. దీనికి స్థానిక ప్రజలు సహకరిస్తుండటం.. మాజీ మంత్రిని ఊపిరి ఆడకుండా చేస్తోంది. ప్రస్తుతానికి రెండు కేసుల్లో ముందస్తు బెయిల్ పొందిన కొడాలికి కొంత ఉపశమనం లభించినా, ముందుందు ప్రభుత్వం తీసుకోబోయే చర్యలే టెన్షన్ పెడుతున్నాయంటున్నారు. ముఖ్యంగా కాకినాడ కేంద్రంగా కూలీలుతున్న బియ్యం స్కాంలో కొడాలి పాత్ర ఏంటనేది ప్రభుత్వం ఆరా తీస్తోందంటున్నారు. ఏదైనా సరే కొడాలి డేంజర్ జోన్‌లో చిక్కుకున్నారని.. ఆయన బయట పడటం ఎలా అన్నదే పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్‌టాపిక్‌గా మారింది.

# కోట్ల రూపాయల కొత్త కారుతో రామ్ చరణ్..

'ఆర్‌ఆర్‌ఆర్' మూవీతో పాన్ ఇండియా స్టార్ గా ఎదిగిన రామ్ చరణ్ కు ఉత్తరాదిన కూడా పెద్ద ఎత్తున అభిమానులు ఉన్నారు. చరణ్ తాజా చిత్రం 'గేమ్ ఛేంజర్' కోసం ఆయన ఫ్యాన్స్ ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. సుకుమార్, బుచ్చిబాబు సినిమాలు కూడా లైన్ లో ఉన్నాయి. మరోవైపు ఇప్పటికే రామ్ చరణ్ వద్ద ఎన్నో ఖరీదైన కార్లు ఉన్నాయి. తాజాగా ఈ ఖాతాలో మరో ఖరీదైన కారు చేరింది. రోల్స్ రాయిస్ లేటెస్ట్ వెర్షన్ స్పెక్ట్రా కారును చరణ్ కొన్నారు. దీని ధర ఏకంగా రూ. 7.5 కోట్లు అని సమాచారం. తాజాగా ముంబైలో జరుగుతున్న ప్రముఖ వ్యాపారవేత్త ముఖేశ్ అంబానీ కొడుకు అనంత్ అంబానీ వేడుకలకు వెళ్లడానికి శంషాబాద్ ఎయిర్ పోర్టుకు ఈ కారులోనే చరణ్ వెళ్లారు. తన భార్య ఉపాసన, కూతురు క్లీంకారలతో కలిసి ఆయన ముంబై వెళ్లారు. ఎయిర్ పోర్టుకు కారును చరణ్ స్వయంగా డ్రైవ్ చేసుకుంటూ వచ్చారు. మరోవైపు హైదరాబాద్ సిటీలో ఈ కారు ఫస్ట్ కస్టమర్ చరణ్ కావడం గమనార్హం.



**వార్తాప్రభ సినిమా..**

# కొత్త దర్శకుడితో దగ్గుబాటి రానా సినిమా..?



టాలీవుడ్ నటుడు దగ్గుబాటి రానా కొత్త దర్శకుడితో సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. విరాటపర్వం వచ్చి రెండేళ్లవుతున్నా దగ్గుబాటి రానా మళ్లీ పూర్తి స్థాయి సినిమా చేయలేదు. అయితే, ఇటీవలే ఆయన కొత్త దర్శకుడి సినిమాకు ఒకే చెప్పినట్లు తెలుస్తోంది. రానా దగ్గుబాటి టాలీవుడ్‌లో విలక్షణమైన పాత్రలు చేస్తూనే కథా బలమున్న చిత్రాలకు ప్రొడ్యూసర్‌గా కూడా వ్యవహరిస్తున్నారు. ఇటీవల ఆయన నిర్మాణంలో రెండు చిత్రాలను ప్రకటించారు. అయితే నటుడిగా మాత్రం ఆయన రెండేళ్లక్రితం ఆయన నుంచి 'విరాట పర్వం' తర్వాత పూర్తిస్థాయి సినిమా రాలేదనే చెప్పాలి. ఇక, దర్శకుడు తేజతో కూడా ఓ సినిమా ప్రకటించినా అది ఇంకా షూటింగ్ ప్రారంభం కాలేదు. రజనీకాంత్ సినిమా 'వేట్టయాన్'లో కూడా రానా ఓ ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. వీటితోపాటు రానా నాయుడు సిరీస్ రెండో భాగంలోనూ రానా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇక, తాజాగా కొత్త దర్శకుడు కిశోర్ చెప్పిన కథకు రానా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో హీరోయిన్‌గా శ్రీనిధి శెట్టి ఒకే అయినట్లు తెలుస్తోంది. ఆర్కా మీడియా వర్క్స్ బ్యానర్‌లో వస్తున్న ఈ చిత్రం అక్టోబర్ నుంచి షూటింగ్ ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. అయితే, దీనిపై అధికారికంగా ఎటువంటి ప్రకటనా రాలేదు. దగ్గుబాటి రానా బాహుబలి వంటి సినిమాల్లో కీలకమైన పాత్రలు పోషించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత చాలా చిత్రాల్లో అంటే ఈ రెండేళ్లలో రానా ఎక్కువగా అతిథి పాత్రల్లోనే కనిపించారు.

# త్రివిక్రమ్ బండారం బయట పెట్టిన హీరోయిన్..జీవితాలను నాశనం చేసే వ్యక్తి అంటూ పోస్ట్

హీరోయిన్ పూనమ్ కౌర్ మరోసారి వార్తల్లో నిలిచారు. ఆమె గతంలో పలుమార్లు పవన్ కల్యాణ్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్‌కు వ్యతిరేకంగా ట్వీట్ చేశారు. తాజాగా ఆమె మరోసారి పవన్ కల్యాణ్ సినిమా పేరు తీర మీదకు తీసి మరీ గురూజీపై విమర్శలు గుప్పించారు. ఆ వివారల్లోకి వెళ్తే.. హీరోయిన్ పూనమ్ కౌర్ చేసింది తక్కువ సినిమాలే అయినా తెలుగు ప్రేక్షకుల గుండెల్లో నిలిచిపోయింది. సినిమాలకు దూరంగా ఉంటున్న పూనమ్ కౌర్ సోషల్ మీడియాలో మాత్రం యాక్టివ్‌గా ఉంటుంది. తన వ్యక్తిగత విషయాలను అభిమానులతో షేర్ చేస్తుంటుంది.అయితే పూనమ్ కౌర్ జనసేన అధినేత పవన్ కల్యాణ్, దర్శకుడు త్రివిక్రమ్‌ల ఎప్పుడూపై పరోక్షంగా ట్వీట్లు చేస్తుంటుంది. వీరి మధ్య ఏం జరిగిందో క్లారిటీ లేకపోయినప్పటికీ..అవకాశం చిక్కినప్పుడల్లా కూడా పవన్, త్రివిక్రమ్‌లపై మండిపడుతుంటుంది. తాజాగా మరోసారి నెటిజన్ త్రివిక్రమ్ గొప్పతనం గురించి చెబుతూ పూనమ్ కౌర్‌కు ట్యాగ్ చేశాడు. 'దయచేసి మీ పర్సనల్ కోపాలు ఏమైనా ఉంటే వాటిని సోషల్ మీడియాలో చూపించొద్దు. త్రివిక్రమ్ టాలెంట్ గురించి అందరికీ తెలుసు' అంటూ హీరోయిన్‌ను పోస్ట్‌కు ట్యాగ్ చేసి పెట్టాడు. దీనికి పూనమ్ రిప్లై ఇస్తూ.. 'నాకు అతని చెడు స్వభావం గురించి తెలుసు. అలాగే అతన్ని సపోర్ట్ చేసే మేల్ ఈగోలా గురించి కూడా నాకు తెలుసు. నువ్వు నీ అనుభవంతో చెప్పుతున్నావు. నేను నా అనుభవంతో మాట్లాడుతున్నాను. అతడు జీవితాలను నాశనం చేసు వ్యక్తి' అంటూ చెప్పుకొచ్చింది.పైగా పవన్ కల్యాణ్ నటించిన జాల్సా సినిమాను సైతం ఇందులోకి లాక్కొచ్చింది.

# వాసవి క్లబ్ వనిత విదర్భపురి వారి ఆధ్వర్యంలో పదోన్నతి పొందిన vn తాతా రజనికుమారికి ఘన సత్కారం



**గుడివాడ,జూలై 11 (వార్తాప్రభ) :** వాసవి క్లబ్ వనిత విదర్భపురి వారి ఆధ్వర్యంలో పదోన్నత పొందిన vn gold kcgf sreyobilashi తాతా రజనికుమారికి ఘన సత్కారం జరిగింది. మంగళవారం రాత్రి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ప్రాంగణంలో vn తాతా రజనికుమారికి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మల్టిపుల్ నుంచి వైస్ ప్రెసిడెంట్ గా పదోన్నతి పొందిన సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సత్కార గ్రహీత మాట్లాడుతూ తాను 2011వ సంవత్సరంలో వనితా విధర్భపూరికి అధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎన్నికై ప్రతి సంవత్సరం ఉన్నత పదవులు పొందుతూ 2019 లో గవర్నర్ గా సేవలు అందించానని 2024 కి ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ గా పదోన్నతి పొందాననీ తను ఈ స్థాయికి ఎదగడానికి ముఖ్య కారకులు దివంగత పరిశీ వాణిశ్రీ మరియు పూర్వపు అధ్యక్షురాళ్లు మరియు క్లబ్ సభ్యుల సహకారంతో ఈ స్థాయికి ఎదగడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు చీదేళ్ల లక్ష్మి, కార్యదర్శి చలువాది లక్ష్మీ సురేఖ, కోశాధికారి మండల లక్ష్మి, జోన్ చైర్ పర్సన్ జిల్లా సుధారాణి, వాసవి క్లబ్ జిల్లా నాయకులు గాదె మోహన్ బాబు, ఫౌండర్ ప్రెసిడెంట్ మాటూరి పద్మలత, పూర్వపు అధ్యక్షురాలు గోళ్ళ మధులత, గౌడవర్తి నిర్మల, గాదంశెట్టి సంధ్య, వల్లంకొండ రమాదేవి, శేగు ఆది లక్ష్మి, కొల్లిపర విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన సరుకులు అందాలి...

- రాష్ట్ర వ్యాప్తంగా 282 కౌంటర్లు ఏర్పాటు...
- నూజివీడు రైతుబజార్ వద్ద బియ్యం, కందిపప్పు అమ్మకాల ప్రత్యేక కౌంటర్ ప్రారంభించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి...





**నూజివీడు/ఏలూరు,జూలై 11 (వార్తాప్రభ) :** పేద ప్రజలకు నాణ్యమైన నిత్యావసర వస్తువులు సరసమైన ధరలకు అందించే చర్యలు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. గురువారం నూజివీడు రైతు బజార్ వద్ద ఏర్పాటు చేసిన బియ్యం, కందిపప్పు అమ్మకాల ప్రత్యేక కౌంటర్ ను ఆయన ప్రారంభిం చారు. షాపులోని సరుకుల నాణ్యత, తూకం పరిశీలించారు. పలువురు కార్డుదారులకు స్వయం గా సరుకులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 282 ప్రత్యేక కౌంటర్ల ద్వారా సరఫరా చేస్తున్న బియ్యం,కందిపప్పు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో నేడు ప్రజా పాలన ప్రారంభమైందనీ, ఇక నుండి ప్రతి ఒక్కరికీ మేలు జరగబోతోందనీ మంత్రి పార్థసారధి భరోసా ఇచ్చారు. ప్రత్యేక కౌంటర్లో కందిపప్పు (దేశవాళీ వెరైటీ )కేజీ రూ.160 (బహిరంగ మార్కెట్ ధర కేజీ రూ.181 )బిపిటి/సోనా మసూరి %-%ఫైన్ రైసు (స్టీము) కేజీ రూ.49 (బహిరంగ మార్కెట్ ధర .55.85 పై), బిపిటి/ సోనా మసూరి %-%ఫైన్ రైసు (రారైసు) కేజీ రూ.48 (బహిరంగ మార్కెట్ ధర.52.40 పై.) ధరలకు విక్రయించేందుకు ఏర్పాట్లు చేశారన్నారు. గత 6 నెలలనుండి నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటడంతో సామాన్య ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారని దాన్ని అరికట్టి సామాన్య ప్రజలకు తక్కువ ధరలకే సరుకులు అందించాలనే సంకల్పంతో రాష్ట్ర పౌరసరఫరాల మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ ఆలోచించి ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లిన తదనంతరం రైతు బజారుల్లో ఈ ప్రత్యేక కౌంటర్ను ఏర్పాటు చేసినట్లు మంత్రివర్యులు తెలిపారు. కార్యక్రమంలో నూజివీడు ఆర్డీవో వై. భవానీశంకరి, డిఎస్‌ఓ ఆర్.ఎస్.ఎస్.రాజు, స్థానిక నాయకులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడ రైతు బజార్లో చౌక ధరల దుకాణం ప్రారంభం..

- సబ్సిడీ ధరలకే నాణ్యమైన బియ్యం, కందిపప్పు విక్రయ స్టాల్ ప్రారంభించిన.. ఆర్డీఓ పద్మావతి, ఎన్డీఏ కూటమి నేతలు..







**గుడివాడ,జూలై 11 (వార్తాప్రభ) :** గుడివాడ రైతు బజార్ ప్రాంగణంలో సివిల్ సప్లై శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన.. సరసమైన ధరలకు నాణ్యమైన సరుకుల అమ్మకాల దుకాణం గురువారం ప్రారంభమైంది. గుడివాడ ఆర్డీఓ పద్మావతి మరియు ఎన్డీఏ కూటమి నేతలు దుకాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీవో పద్మావతి, టిడిపి జనసేన పార్టీల నాయకులు కందిపప్పు ప్యాకెట్లు, బియ్యం బస్తాలను కొనుగోలుదారులకు అందచేశారు. బయట ధరలకంటే తక్కువగా కిలో కందిపప్పు 160 రూపాయలకు, స్టిమ్డ్ బియ్యం కిలో రూ.49, బిపిటి, సోనా మసూరి బియ్యం కిలో రూ.48 రూపాయలకే రైతు బజార్లో ఏర్పాటుచేసిన స్టాల్ ద్వారా తెల్ల రేషన్ కార్డుదారులకు అందిస్తున్నామని, ప్రజలకు మేలు చేసేలా పౌర సరఫరాల శాఖ ఏర్పాటుచేసిన స్టాల్‌ను ప్రజలు వినియోగించుకోవాలని ఆర్డీఓ పద్మావతి కోరారు. పేద ప్రజలకు ఉపయోగపడేలా సివిల్ సప్లై మంత్రి నాదెండ్ల మనోహర్ రాష్ట్రంలోని ప్రతి రైతు బజార్లో సబ్సిడీ ధరలకే నాణ్యమైన సరుకుల విక్రయ స్టాల్స్ ఏర్పాటు చేయడం మంచి కార్యక్రమం అని ఎన్డీఏ కుటమి నాయకులు పేర్కొన్నారు. గత ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వం.. నాసిరకం బియ్యం తప్ప రైతు బజార్ల ద్వారా ప్రజలకు అందించింది ఏమీ లేదని నాయకులు ఎద్దేవా చేశారు.. గతంలో టిడిపి ప్రభుత్వం ఇచ్చినట్లుగానే భవిష్యత్తులో రైతు బజార్ల ద్వారా మరిన్ని నిత్యవసర సరుకులను ప్రజలకు అందించేలా సీఎం చంద్రబాబు చర్యలు తీసుకుంటారని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, గుడివాడ జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళీ, ఎంఆర్‌ఓ ఆంజనేయులు, సివిల్ సప్లై డీ.టీ రంగారావు, ఎలక్షన్ డి.టీ నూకరాజు, రైతు బజార్ ఈవో శ్రీకాంత్, ఆర్.ఐ నాగబాబు, టిడిపి నాయకులు కామేపల్లి తులసిబాబు, లింగం ప్రసాద్, కడియాల గణేశ్, జనసేన నాయకుడు వద్దాది త్రినాథ్, పలువురు రైతులు మరియు కొనుగోలు దారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గుడివాడ లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

- బాధ్యతలు స్వీకరించిన ఉప్పలపాటి సతీష్, ఝాన్సీలక్ష్మి
- నూతన కార్యవర్గాన్ని అభినందించిన టీడీపీ నాయకులు తులసీ..





**గుడివాడ,జూలై 11 (వార్తాప్రభ) :** గుడివాడ లయన్స్ క్లబ్, లయన్స్ క్లబ్ సంఘమిత్రల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవాన్ని స్థానిక ఆఫీసర్స్ క్లబ్లో బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. అధ్యక్షునిగా ఉప్పలపాటి సతీష్, కార్యదర్శిగా గుడివాడ వేణుగోపాలస్వామి, కోశాధికారిగా పోలుకొండ సుబ్రహ్మణ్యం, లయన్స్ క్లబ్ సంఘమిత్ర అధ్యక్షురాలిగా ఉప్పలపాటి ఝాన్సీలక్ష్మీ, కార్యదర్శిగా గుడివాడ ధనలక్ష్మీ, కోశాధికారిగా కాట్రగడ్డ రజనిలచేత ప్రమాణస్వీకారోత్సవ అధికారి లయన్స్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ దేవినేని కిషోర్ కుమార్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గద్దే శేషగిరిరావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 200లకు పైగా దేశాల్లో లయన్స్ క్లబ్ సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తుందన్నారు. గుడివాడ లయన్స్ క్లబ్ 49వ కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. త్వరలో గుడివాడ లయన్స్ క్లబ్ స్వర్ణోత్సవాలకు చేరువ కావడం లయన్స్ క్లబ్ సమర్ధతకు నిదర్శనమన్నారు. తక్షణ మాజీ అధ్యక్షులు విస్సంశెట్టి కృష్ణకిషోర్ ఆధ్వర్యాన గత సంవత్సరం 600లకు పైగా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. దానిని అధిగమించేలా నూతన కార్యవర్గం అకుంఠిత దీక్షతో పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా నూతనాధ్యక్షులు సతీష్ ఆధ్వర్యాన మోటూరు గ్రామానికి చెందిన దివ్యాంగునికి ట్రైసైకిల్, లయన్స్ కంటి ఆసుపత్రికి వీల్ చెయిర్ను బహుకరించారు. ఈ సందర్భంగా సతీష్ తదితరులకు ఆత్మీయులు పూలదండలు, దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తక్షణ మాజీ అధ్యక్షులు విస్సంశెట్టి కృష్ణకిషోర్, తక్షణ మాజీ గవర్నర్ జెవన్ శంకర్ గుప్తా, పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్లు వైసిపి ప్రసాద్, వైస్‌డిస్ట్రిక్ట్ గవర్నర్ వివిఎస్ ఆంజనేయులు, పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎఆర్కె చౌదరి, మిరియాల వెంకటేశ్వరరావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైవి కృష్ణారావు తదితరులు వేదికపై ఆశీనులయ్యారు. ఈ కార్యక్రమంలో లయన్స్ నేతలు ఎన్. ప్రభాకరరావు, కాజ చక్రధర్, నిమ్మగడ్డ శివశంకర్, కెవిఆర్, పిన్నమనేని సాంబశివరావు, చింతా దుర్గారామకృష్ణ, ఏకెసి చటర్జీ, అడబాల అప్పారావు, సుభాస్‌చంద్రబోస్, బొర్రా కృష్ణమోహన్, జాస్తి రమణమూర్తి విజయవాడ, గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ సభ్యులు, లయన్స్ క్లబ్ ప్రగతి సభ్యులతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కె. తులసిబాబు, కడియాల గణేష్, పంచకర్ల మహేష్, వాసవీ క్లబ్ జిల్లా నాయకులు గాదే మోహన్‌బాబు తదితరులు నూతన కార్యవర్గాన్ని అభినందించారు.

# భగవంతుడు ఇచ్చిన శక్తితో మీ రుణం తీర్చుకుంటా

(మొదటిపేజీ తరువాయి)

రూ.800 కోట్లు ఖర్చు చేసి 93వ కి.మీ వరకు 2.20 లక్షల ఎకరాలకు నీరందించేందుకు మొదటి విడతలో పనులు పూర్తి చేస్తాం. ఈ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి వంశధార నది దాకా వెళ్తుంది. వంశధార-గోదావరి-కృష్ణా-పెన్నా నదులు అనుసంధానం చేసి రాష్ట్రంలో కరువు లేకుండా చేస్తాం." అని సీఎం స్పష్టం చేశారు

**గత ప్రభుత్వ అసమర్థ కారణంగా 3 షుగర్ ఫ్యాక్టరీలు మూత..** "ఈ ప్రాంతంలోని షుగర్ ఫ్యాకర్టీ రైతులకు కూడా హామీ ఇస్తున్నా.. గత అసమర్థ ప్రభుత్వం కారణంగా 3 షుగర్ ఫ్యాక్టరీలు పడకేశాయి. ఇక్కడి రైతులకు కూడా న్యాయం జరగాలి.. వారి భాగస్వామ్యంతోనే ఫ్యాక్టరీలు నడవాలి. రైతులకు న్యాయం చేస్తాం. శాశ్వతంగా సమస్యను పరిష్కరిస్తాం. నేను కష్టపడతాను.. సంపద సృష్టించి ఆదాయం పెంచి పేదలకు పంచుతాం. మీకు వెసులుబాటు ఇవ్వాల్సిన బాధ్యత ఎన్డీయే ప్రభుత్వంపై ఉంది. దేశంలో ఎక్కడా ఇవ్వని విజయాన్ని ఏపీ ప్రజలు ఎన్డీయేకు ఇచ్చారు. ఇది చారిత్రక విజయం. 95 వేల మెజారిటీతో అభ్యర్థులను గెలిపించారు. మీ రుణం తీర్చుకోవడం మా బాధ్యత. దొంగ మాటలు చెప్పేవాళ్ల మాటలు నమ్మి బజారులో తిరగనిస్తే బతుకులు ఏమవుతాయో ఆలోచించాలి." అని సీఎం పిలుపునిచ్చారు

**విశాఖ స్టీల్ ప్లాంట్ పై తప్పుడు ప్రచారం..**"విశాఖ స్టీల్ ప్లాంట్ ను ఏ విధంగా కాపాడుకోవాలో ఆలోచిస్తున్నాం.. కానీ ఒక పనికి మాలిన పార్టీ ఉంది.. ఆ పార్టీ నేతల పొట్ట నిండా అబద్ధాలే. వారికి కల వచ్చిందంటా...అమ్మడానికి నేను ఒప్పుకున్నానంట. తెలుగువారి ఆత్మ గౌరవానికి ప్రతీక విశాఖ ఉక్కు. "విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు" అని పోరాడి ఫ్యాక్టరీని సాధించుకున్నాం. నాడు ప్రైవేట్ పరం చేస్తామని ప్రతిపాదనలు వచ్చినప్పుడు నేను పోరాడి అడ్డుకున్నా. కేంద్రం నుండి ఆర్థిక సాయం కూడా తీసుకొచ్చాం. స్టీల్ ప్లాంట్ ను కాపాడుకునే బాధ్యత మాదే. అబద్ధాలు చెప్పే వారి మాటలు ఖండిస్తూ వాస్తవాలు చెప్పాలి. కరుడుగట్టిన ఆర్థిక ఉగ్రవాదులు విశాఖను దోచేశారు..వీళ్లను వదలిపెట్టను. ప్రజల మనోభావాలకు అనుగుణంగా పని చేస్తా." అని సీఎం చంద్రబాబు అన్నారు.

**జగన్ అనే భూతాన్ని భూ స్థాపితం చేయాల్సింది ప్రజలే..** "సూపర్-6 హామీలు కూడా త్వరలో అమలు చేస్తాం.. ప్రతి కుటుంబానికి అండగా ఉంటాం. 30 రోజులు కూడా కాలేదు.. అయినా చెప్పినమాట ప్రకారం పింఛన్ ను రూ.3 వేల నుండి రూ.4 వేలకు పెంచాం. మూడు నెలల బకాయిలు కలిపి రూ.7 వేలు ఒకేసారి అందించాం. దేశంలోనే ఇదొక చారిత్రాత్మక ఘట్టం. మొదటి సంతకం డీఎస్సీపైనే పెట్టి 16,347 పోస్టుల భర్తీకి ఆమోదం తెలిపాం. మీ భూములు కొట్టేసేందుకు తెచ్చిన ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ ను కూడా రద్దు చేశాం. 183 అన్న క్యాంటీన్లను ఆగస్టు 15 నుండి ప్రారంభించబోతున్నాం. పేదవాడికి అన్నం పెడితే సహించలేని మనస్తత్వం గత ప్రభుత్వానిది. పెట్టుబడిదారులతో మాట్లాడుతుంటే, మీ రాష్ట్రంలో భూతం ఉంది...అది లేస్తే ఏమవుతుందోనని అన్నారు. ఆ భూతానికి భూత వైద్యం చేసి శాశ్వతంగా భూ స్థాపితం చేసే బాధ్యత ప్రజలకే అప్పజెప్పామని వారితో చెప్పా. ఆ భూతాన్ని కంట్రోల్ చేసే వైద్యులు ప్రజలే." అని అన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188